సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



సంపుటి 18 | సంచిక 143
శనివారం | 15 మార్చి 2025 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. పాడ్యమి మ.12.59, ఉత్తరా ఉ.7.44, వర్జ్యం సా.4.57 నుంచి 6.48 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.22 నుంచి 7.56 వరకు

## తెలంగాణ గ్రూప్ -3 ఫలితాలు విడుదల

- 1,365 పోస్టుల భర్తీకి కోసం టీజీపీఎస్సీ రాత పరీక్షల నిర్వహణ
- ఈ పోస్టుల కోసం 5.36 లక్షల మంది దరఖాస్తు

3లో

## జగదీష్ రెడ్డి చేసింది ముమ్మాటికీ తప్పే

- స్పీకర్‌ను విమర్శించడం బీఆర్ఎస్‌కి మంచిది కాదు
- శాసన సభ మొత్తానికి అధిపతి స్పీకర్
- జగదీష్ రెడ్డి స్పీకర్‌కి క్షమాపణలు చెప్పాలి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



3లో

## ప్రభుత్వ స్థలాలు..అమ్మాలని చూస్తే..

# ఖబడ్దార్

3లో

- వేలం పాటలో పాల్గొనే వారిపై తిరుగుబాటు తప్పదు
- తిరిగి ఆ భూములను స్వాధీనం చేసుకుంటాం
- యూనివర్శిటీ స్థలాలు..భవిష్యత్ తరాలకు అవసరం
- దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌కు ఫిర్యాదు చేస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై రాష్ట్రపతికి లేఖ రాస్తాం
- అఖిల భారత ఓబీసీ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల హెచ్చరిక
- మద్దతు తెలిపిన ఎంపీ ఆర్.కృష్ణయ్య.. పీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ

## జనసంద్రంగా

# జయకేతనం

- అవమానాలను భరించి ఒక్కడినే పోరాటం చేశా
- నాలుగు దశాబ్దాల టిడిపిని, కేంద్రంలో ఎన్డీఏని నిలబెట్టాం...
- జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- జనసేన ఆవిర్భావ సభకు జయకేతనం సభగా నామకరణం
- జనసేన ఆవిర్భావ సభకు భారీగా తరలివచ్చిన జనసైనికులు, వీర మహిళలు

### అవమానించారు.. అయినా నిలబడ్డా

గత 12 సంవత్సరాలుగా ఎన్నో అవమానాలను భరించానని, నిలబడ్డానని, అవమానాలను తట్టుకుని ముందడుగు వేశానని జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలం చిత్రాడ గ్రామ శివారున ఉన్న ఒక ప్రైవేటు వెంచర్ నందు భారీ స్థాయిలో నిర్వహించారు. సభకు భారీ ఏర్పాట్లు చేశారు. జనసేన ఆవిర్భావ సభకు రాష్ట్ర నలుమూలల నుండి జన సైనికులు వీర మహిళలు హాజరయ్యారు. జనసేన 12వ ఆవిర్భావ సభకు జయకేతనం సభగా నామకరణం చేశారు. ప్రాంగణ ముఖ ద్వారాలకు డొక్కా సీతమ్మ ముఖద్వారం, రావు సూర్యారావు బహదూర్ ముఖద్వారంలుగా నామకరణం చేశారు.




6లో


సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్


## గ్రూపు రాజకీయాలు

# వద్దు

- అటువంటి వారిపై చర్యలు ఉంటాయి
- పార్టీ నాయకులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు హెచ్చరిక



2లో

తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో శుక్రవారం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు.

## ముంబైలో వేవ్స్ 2025

### మే 1 నుండి నాలుగు రోజులు జరగనున్న సమ్మిట్

- ప్రధాని మోడీకి సీఎం ఫడ్నవీస్ ఆహ్వానం
- స్టీల్ సిటీగా గడ్చిరోలి అభివృద్ధికి సహకరించాలని వినతి
- ఐఐటి తరహాలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీకి కేంద్రం హామీ
- మహారాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నిరంతర బాసటపై ఫడ్నవీస్ కృతజ్ఞతలు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమై గడ్చిరోలి మైనింగ్ హబ్, నాగ్‌పూర్ విమానాశ్రయం, స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ నిధులు వంటి పలు కీలక అంశాలపై చర్చించారు. దేశంలో స్టీల్ సిటీగా అభివృద్ధి చెందుతున్న గడ్చిరోలిలో ఉక్కు రంగంలో మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల మధ్య, గడ్చిరోలిని మైనింగ్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వ మద్దతును కోరారు.



6లో

## అంతా ఇంతే!




మనకు మాత్రం ప్రతిపక్ష హోదా దక్కింది సార్

## టిటిడికి ఎంపి రఘునందన్ అల్టిమేటమ్



- తమ లేఖలపై దర్శనం కల్పించాలని డిమాండ్
- ఏప్రిల్ లోగా నిర్ణయం తీసుకోవాలి
- లేకుంటే తెలంగాణ ప్రజా ప్రతినిధులతో వస్తాం
- టిటిడి కార్యాలయం వద్దే తేల్చుకుంటాం

వివరాలు-2లో

## మంగళగిరిలో పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం

- ఉగాది తర్వాత మొదటి విడతగా 5 వేల మందికి ఇళ్ల పట్టాలు!
- స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం
- మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం
- యర్రబాలెంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను, నూతన సముదాయాలను మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్ ప్రారంభించారు. శ్రీ భగవాన్ మహవీర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాలమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు.



2లో

## జయకేతనం సభలో తెలంగాణ జనసేన సేవా కార్యక్రమం



3లో

- మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్
- తెలుగు రాష్ట్రాలలో సరికొత్త రాజకీయాలకు జనసేన శ్రీకారం
- వేలాదిమందికి పంపిణీ చేసిన జనసైనికులు

జనసేన విజయకేతనం సభలో తెలంగాణ జనసేన నాయకులు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం జనసేన 12వ ఆవిర్భావ సభ విజయకేతనం భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులకు చల్లని మజ్జిగ పంపిణీ చేసేందుకు నిర్ణయించారు.

## తెలంగాణలో మండుతోన్న ఎండలు



3లో

### మార్చిలోనే 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతల నమోదు

తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని.. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.



# ఏపీఎస్ఆర్టీసీ మాజీ ఉద్యోగులు కార్మికులకు పెన్షన్లు పెంచాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీఎస్ఆర్టీసీలో పనిచేసే పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, కార్మికులకు నెలవారి పెన్షన్ రూ.10 వేలకు పెంచి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర అధ్యక్షులు ఎస్ అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల పట్ల గౌరవం ఉందని, ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి రీజనల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. ఉద్యోగులు పని రోజులలో సెలవులు పెట్టకుండా 100 శాతం విధులలో ఉంటారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు తమ పెన్షన్ లు పెంచమని లేదా సామాజిక పెన్షన్లు అయినా ఇవ్వండంటూ అడగటం ఇదే మొదటి సారి అని, ఇది ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. 35 సంవత్సరాలపాటు సంస్థలో పనిచేసిన ఉద్యోగులకు పెన్షన్ అరకొర ఇవ్వటం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం అందరికీ పెన్షన్‌లు ఇస్తున్నట్లు ప్రచారం చేస్తుందని చెప్పారు. పదవి విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు నెలవారి రూ.10వేలు ఇవ్వాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలో 35 సంవత్సరాలు చేసి రిటైర్ అయిన మాకు పెన్షన్ చాలా తక్కువ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిష్కారం చేయనిపక్షంలో నిరసన తెలువుతూ కనీసం సామాజిక పెన్షన్ అయినా ఇమ్మంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర్ కార్యదర్శి జి కోటేశ్వర రావు, రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కైలాస్ నాథ్, రాష్ట్ర కోశాధికారి కె.వి.ఆర్.డి ప్రసాద్, అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఏ నరసింహారావు, ఎస్ ఎస్ ఆర్ శర్మ, వీ వెంకటేశ్వరరావు, జేఎంఆర్ నాయుడు, గౌరవ కార్యదర్శి వి వి కే రాయి, ప్రధాన కార్యదర్శి ఎం సీతారాం, కార్యదర్శులు ఎస్కే భాష, విశ్వేశ్వరరావు, రాజారెడ్డి, ఎన్ వి నారాయణ, రాధాకృష్ణ , వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు, రాష్ట్ర బస్ డిపో యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రూపు రాజకీయాలు వద్దు

**● అటువంటి వారిపై చర్యలు ఉంటాయి ● పార్టీ నాయకులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు హెచ్చరిక**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో శుక్రవారం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**గ్రూపు రాజకీయాలు వద్దు**

జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు. ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని చెప్పారు. తాను ఈ విషయాన్ని చెబితే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వవద్దని తాను చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

**వివక్ష ఉండదు**

సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలను దరిచేరనివ్వద్దని చెప్పారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని అన్నారు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన నేతల వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందజేయాలని కోరారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామని మాటిచ్చారు. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు చైర్మన్‌లను నియమిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**నామినేటెడ్ పదవులపై చర్చ**

నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదవులు తీసుకున్నట్లు కాదు... ఎన్నికల్లో ప్రభావం చూపించాలి. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తాం. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఆ పథకంపై ఫోకస్ పెట్టాలి**

సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరవున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలి అని సఎం చంద్రబాబు సూచించారు.

# 9 మంది ప్రభుత్వ డాక్టర్లకు డిసిహెచ్‌ఎస్‌లుగా పదోన్నతి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జిల్లా స్థాయిలో ఏర్పడిన జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తల పోస్టులకు శుక్రవారం చేపట్టిన భర్తీ ప్రక్రియలో తొమ్మిది మంది ప్రభుత్వ డాక్టర్లు పదోన్నతి పొందారు. ప్రస్తుతం 6 డిసిహెచ్ఎస్ పోస్టులు ఖాళీగా ఉండగా, త్వరలో మరో 2 ఖాళీలు ఏర్పడనున్నాయి. వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ 9 మందికి డిసిహెచ్ లుగా పదోన్నతులను శుక్రవారం ఆమోదించారు. జిల్లా స్థాయిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సిహెచ్‌సిలు), జిల్లా మరియు ఏరియా ఆసుపత్రుల పనితీరును జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తలు పర్యవేక్షిస్తారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ కింద పనిచేసే సిహెచ్‌సి, జిల్లా, ఏరియా ఆసుపత్రులు మొత్తం 224 ఉన్నాయి. సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (%జూూ%) హెూదాలో మూడేళ్ల పాటు సేవలందించి, పదవీ విరమణకు ముందు రెండేళ్ల సర్వీస్ మిగిలి ఉన్న వైద్యులు పదోన్నతికి అర్హుల వుతారు. ప్రస్తుతం శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, కృష్ణ, గుంటూరు మరియు ప్రకాశం జిల్లాల %ణజనూ% పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో త్వరలో ఖాళీ లేర్పడతాయి పదోన్నతికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించిన వైద్య, ఆరోగ్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్, పదోన్నతికి అర్హులైన 85 మంది అభ్యర్థులలో 50 మంది పదోన్నతికి నిరాకరించినట్లు గమనించారు. అర్హత కలిగిన వైద్యులలో 59 % మంది పదోన్నతికి ఇష్టపడక పోవడం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో 33% మంది అర్హత కలిగిన వైద్యులు ప్రొఫెసర్లుగా పదోన్నతికి నిరాకరించిన నేపథ్యంలో తాజాగా %ణజనూ%గా పదోన్నతికి నిరాకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సెకండరీ మరియు టెర్షియరీ హెల్త్‌కేర్ లో పనిచేసే ప్రభుత్వ వైద్యులు పదోన్నతులను తిరస్కరించడానికి గల కారణాలు మరియు సాధ్యమయ్యే పరిష్కార చర్యలను క్షుణ్ణంగా సమీక్షించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

# టిటిడికి ఎంపి రఘునందన్ అల్టిమేటమ్

**● తమ లేఖలపై దర్శనం కల్పించాలని డిమాండ్ ● ఏప్రిల్ లోగా నిర్ణయం తీసుకోవాలి ● లేకుంటే తెలంగాణ ప్రజా ప్రతినిధులతో వస్తాం ● టిటిడి కార్యాలయం వద్దే తేల్చుకుంటాం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీటీడీ అధికారుల తీరు పై బీజేపీ ఎంపీ సీరియస్ అయ్యారు. తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతిని ధులు ఇచ్చిన లేఖలను పరిగణలోకి తీసుకోక పోవటం పైన మండిపడ్డారు. తెలంగాణ నేతల లేఖ లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీ సీఎం సూచించినా.. టీటీడీ బోర్డు నిర్ణయించినా ఎందుకు పరిగణ లోకి తీసుకోవటం లేదని ప్రశ్నించారు. తిరుమలలో నేడు ఆయన శ్రీవారిని దర్శంచుకున్నారు.. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిఫార్స్ లేఖలపై త్వరగా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. వేసవి సెలవులలో తామ భక్తులకు ఇచ్చే లేఖలపై దర్శనం కలిగించాలన్నారు.. ఏప్రిల్ లోగా పరిస్థితిలో మార్పు రాకుంటే తెలంగాణ ప్రతినిధులందరితో టిటిడి కార్యాలయానికి వచ్చి అక్కడే తేల్చుకుంటామని వార్నింగ్ ఇచ్చారు..

**పట్టించుకోవటం లేదు**

తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలను పట్టించుకోవటం లేదని ఆ రాష్ట్ర నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ వినతి మేరకు ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల లేఖ లను పరిగణలోకి తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి టీటీడీకి సూచించారు. ఈ మేరకు నిబంధనలు సైతం ఖరారు చేసారు. ఫిబ్రవరి 1 నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలు అమలు అయ్యేలా నిర్ణయం తీసుకున్నారు. దీంతో, తెలంగాణ నుంచి వచ్చే భక్తులకు తిరుమలలో దర్శనం.. వసతి కోసం ప్రజా ప్రతినిధులు లేఖలు ఇస్తున్నారు. అయినా.. పట్టించుకోవటం లేదంటూ తెలంగాణ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి సురేఖ తాజాగా ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాసారు.

**నిర్ణయం జరిగినా**

తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖల ఆమోదం విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యమంత్రి ఆదేశించిన విధంగా అమలు చేస్తే.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు రోజుకు 1100 టికెట్లు అదనంగా పెరుగుతాయని టీటీడీ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రోజుకు 7500 దర్శనాలు వీఐపీలకు ఇస్తున్నారు. ఇక ప్రజాప్రతినిధుల లేఖలకు 2 వేల వీఐపీబేక్ దర్శనాలు ఇస్తున్నారు. ప్రస్తుతం రోజూ 75 వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు. కాబట్టి సహజంగా టీటీడీపై ఒత్తిడి అధికంగా ఉంటుందనే వాదన వినిపిస్తున్నారు. అయితే, తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పరిగణలోకి తీసుకొనేలా తొలుత నిర్ణయం జరిగింది. అయితే.. అమలు మాత్రం జరగటం లేదంటూ తెలంగాణ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఇదే అంశం పైన కీలక వ్యాఖ్యలు చేసారు. తెలంగాణ ప్రజాపతినిధుల లెటర్లకు వెంటనే దర్శనాలు, రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

# మంగళగిరిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం

**● ఉగాది తర్వాత మొదటి విడతగా 5వేల మందికి ఇళ్ల పట్టాలు! ● స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ● మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం ● యర్రబాలెంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**



మంగళగిరిః మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను, నూతన సముదాయాలను మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. శ్రీ భగవాన్ మహవీర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాలమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. జైన్ సోదరులు యర్రబాలెం గ్రామంలో గత 25 ఏళ్లుగా గోశాల నిర్వహిస్తున్నారు. రెండు ఆవులతో మొదలైన గోశాల 450 ఆవులకు చేరింది. వారికి అండగా నిలబడేందుకు, వారిని ప్రోత్సహించేందుకు, వారు చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసేందుకు నేను, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఇక్కడకు రావడం జరిగింది. జైన్ సోదరులు చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మంగళగిరిలో ఆవులన్నీ రోడ్లపై తిరిగే పరిస్థితి. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. ఓ వైపు శ్రీ భగవాన్ మహవీర్ గోశాల, మరోవైపు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కూడా గోశాలను తిరిగి ప్రారంభించడం జరిగింది. మంగళగిరి పట్టణంలో ఆవులు వీధుల్లో తిరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. గోశాలలు పెడితే బాగుంటుందనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

**మంగళగిరిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించాం**

మంగళగిరి నియోజవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల సమయంలో కోరాను. అప్పుడే అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మంగళగిరిలో నాకు మెజార్టీ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలోనే మూడో అత్యధిక మెజార్టీ సాధించాను. ప్రజలు ఇచ్చిన దీవెనలు నా గౌరవం నిలబెట్టారు. వారికి నేను రుణపడి ఉంటాను. మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది.



**మొదటి విడతలో 5వేల మందికి ఇళ్ల పట్టాలు అందిస్తాం**

ప్రభుత్వ, కొండ పోరంబోకు, చెరువు, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి ఇంటిపట్టాల కోసం ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. నిన్న గురువారం మొదటి పట్టా ఇప్పటంలో జనరేట్ అయింది. మొదటి విడతలో సుమారుగా 5వేల మందికి ఉగాది తర్వాత ఇళ్ల పట్టాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. రెండో విడత, మూడో విడతలో మిగిలిన ఇళ్ల పట్టాలు అందిస్తాం. కాలువలు, అటవీ భూముల్లో ఇళ్ల పట్టాలకు కొంత సమయం పడుతుందని ఆనాడే చెప్పాను. కేంద్రమంత్రి పెమ్మసాని సహకారంతో రైల్వే మంత్రి గారిని కలిసి రైల్వే భూములు క్రమబద్ధీకరించాలని కోరినప్పుడు సానుకూలంగా స్పందించారు. ఇందుకు పెమ్మసాని గారి కృషి ఎంతో ఉంది. నిడమర్రు గేటువద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయంలో కూడా పెమ్మసాని గారు చొరవ తీసుకున్నారు. త్వరలో పనులు ప్రారంభించబోతున్నాం. ఇళ్ల పట్టాల విషయంలో మహానాడు ప్రాంతంలో రీటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రజలు కోరారు. ఇప్పటికే నిధులు కేటాయించాం. డిజైన్ పనులు జరుగుతున్నాయి. 4 లైన్ల రోడ్డు కూడా నిర్మిస్తాం.

**నియోజకవర్గంలో 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం**

పార్క్ లు, చెరువులు, స్మశానాలు, కమ్యూనిటీ భవనాలు, రైతు బజార్లు, బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.. ఇలా దాదాపు 100 అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని డిజైన్లు పూర్తయ్యాయి. టెండర్ దశకు వచ్చాయి. ఏప్రిల్, మే మాసంలో పూర్తిచేసి భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్ పైప్ లైన్, గ్యాస్, పవర్ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఏపీలో ఎన్నడూ జరగనివిధంగా పనులు చేస్తాం. స్వర్ణకారులను ఆదుకుంటాం మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటుచేస్తాం. భూములు కూడా పరిశీలించడం జరిగింది. డిజైన్ వర్క్ జరుగుతోంది. స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వారికోసం కార్పొరేషన్ ఏర్పాటుచేశాం. ఈ బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగింది. స్వర్ణకారులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పట్టాలు అందించిన తర్వాత ఇళ్లు లేని వారికి జీప్లస్-3 విధానంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని చంద్రబాబు గారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కేంద్రంలో మోదీ, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి గారు, ఉపముఖ్యమంత్రి పవనన్న, నేను కలిసికట్టుగా మంగళగిరి అభివృద్ధి కోసం కష్టపడతాం. ప్రజలకు ఇచ్చిన హామీలను పద్ధతిప్రకారం నెరవేస్తాం. ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న చోట సొంత నిధులు ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోంది.

**మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం**

మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను 8 నుంచి 12 నెలల్లో పరిష్కరిస్తాం. సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తిచేసిన తర్వాత ఈ-11, ఈ-13, వెస్ట్రన్ బైపాస్ ను జాతీయ రహదారికి అనుసంధానిస్తాం. సీతానగరంలో రీటైనింగ్ వాల్, 4లైన్ల రోడ్డు నిర్మిస్తాం. కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ట్రాఫిక్ మేనేజ్ మెంట్ డిజైన్ రూపొందిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ ప్రసాదం కార్యక్రమం కింద మంగళగిరిలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తాం. మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారణాసిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తాం. ప్రస్తుతం ప్రణాళిక దశలో ఉన్నాం. రోడ్లు, వసతి సౌకర్యం కల్పించడంతో పాటు ఆడిటోరియం నిర్మిస్తాం.

**కక్షసాధింపులు ఉండవు**

కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపులకు పాల్పడటం లేదు. చట్టాలను ఉల్లంఘించిన వారిపైనే చర్యలు తీసుకుంటాం. తప్పుచేసిన వారిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. వీసీల నియామకంలో పారదర్శకంగా వ్యవహరించాం. గతంలో తప్పుచేసిన వీసీలను వదిలిపెట్టం. గత వైసీపీ ప్రభుత్వం అమరావతిని సర్వనాశనం చేసింది. డీవాటరింగ్ కే మాకు సమయం పట్టింది. అమరావతిలో పనులకు సంబంధించి టెండర్లు పూర్తయ్యాయి. ఏప్రిల్ లో పనులు ప్రారంభిస్తాం. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీలో పసువు దగ్ధంతో రైతులకు రూ.40 కోట్ల నష్టం కలిగింది. వచ్చే రెండు వారాల్లో పసువు రైతులకు పరిహారం అందిస్తామన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రి సామర్థ్యాన్ని 60శాతం నుంచి 100శాతానికి పెంచుతామని చెప్పారు.

**జైనులకు అండగా నిలబడతాం:మంత్రి లోకేష్**

అంతకుముందు గోశాల నిర్వాహకులు ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. గోసేవ చేస్తే దేవుడికి సేవచేసినట్లే. కనిపించే దైవం గోమాత. గోసంరక్షణ అనేది మనందరి బాధ్యత. నేను మంత్రి అయిన తర్వాత మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోశాలను తిరిగి ప్రారంభించాం. ఆవు పాలు చాలా ఆరోగ్యకరం. శ్రీ భగవాన్ మహవీర్ గోశాల ఆధ్వర్యంలో మరో రెండు గోశాలలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. అందరం కలిసికట్టుగా గోసంరక్షణకు కృషిచేద్దామని చెప్పడం చాలా మంచి మాట. దానిని ఆచరణలో పెట్టడం అభినందనీయం. కూటమి ప్రభుత్వంలో గోసంరక్షణకు కృషిచేస్తున్నాం. గోకులం, గోశాలలను పెద్దఎత్తున ఏర్పాటుచేయాలని మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం జైనులకు అండగా నిలబడుతుంది. మీరు అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సేవ మీ రక్తంలోనే ఉంది. మీకు అండగా నిలబడాల్సిన బాధ్యత తమపై ఉందని, జైనులకు ఏ సమస్యలున్నా పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు. కార్యక్రమం అనంతరం మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## జనసేన ఆవిర్భావ సభపై లోకేశ్ ట్వీట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్, నేతలు, కార్యకర్తలకు మంత్రి లోకేష్ ట్వీట్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి జనసేన చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో జనసేన పాత్ర కీలకమని వివరించారు. జనసేనకు ప్రకాశవంతమయిన భవిష్యత్తు ఉంటుందనడంలో సందేహం లేదన్నారు. సాధించిన విజయాలు స్మరించుకుందాం.. భవిష్యత్‌కు దారులు చేసుకుందాం.. జయకేతనం అంటూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్ లో వివరించారు.

## ఏడాదిన్నరలోపు విభిన్న ప్రతిభావంతులందరికీ ఉపకరణాలు అందజేస్తాము




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పట్టించుకోలేదు. ఎన్టీఆర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా విభిన్న ప్రతిభావంతులకు కావాల్సిన ఉపకరణాల గుర్తింపు కేంద్ర ప్రభుత్వం 2022 లోనే ఎంపిక పూర్తి చేయటం జరిగింది. గత మూడేళ్లుగా ఎంపిక చేసిన వారికి ఉపకరణాల పంపిణీ చేయకుండా నిర్లక్ష్య వైఖరితో గత ప్రభుత్వం వ్యవహరించింది. ఇది ప్రజా ప్రభుత్వం...మీరు కోరుకునే విధంగా పనిచేస్తుంది. మీ అండగా వుంటూ మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.. ఎన్టీఆర్ జిల్లా, కేంద్ర ప్రభుత్వం, కృత్రిమ అవయవాల తయారీ సంస్థ(%శూూ×వీ-జూ%) అలింకో సంస్థ సహకారం తో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్, కృత్రిమ అవయవాలు పంపణి కార్యక్రమం శుక్రవారం మొఘల్ రాజపురంలోని సిద్దార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశ, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కామరాజు పాల్గొన్నారు. విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలకు చెందిన 715 మంది విభిన్న ప్రతిభావంతులకి వారికి అవసరమైన బ్యాటరీ నడిచే ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, చంక కర్రలు, చెవిటి మిషన్లు, కృతిమ అవయవాలు, క్యాలిపర్స్ వంటి ఉపకరణాలు ఉచితంగా అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 140 మందికి బ్యాటరీ నడిచే మూడు చక్రముల బండ్లు, 121 మంది మూడు చక్రముల సైకిళ్లు, 8 మందికి సి.పి చైర్లు, 71 మందికి వీల్ చైర్లు, 87 మందికి చంక కర్రలు, 128 మంది వినికిడి యంత్రాలు, 29 మందికి ఏం.ఎస్.ఐ.డి కిట్లు, 20 మందికి రోల్లేటర్లు, 20 మందికి చేతి కర్రలు, మరో91 మందికి వారికి అవసరమైన ఉపకరణాలు దాదాపు కోటి నాలుగు లక్షల రూపాయల విలువ చేసే ఉపకరణాలు ఉచితంగా అందించటం జరిగింది. విభన్న ప్రతిభావంతులకి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లు కలిసి ఉపకరణాలు అందజేశారు.

## కోదండరామస్వామి బ్రహ్మోత్సవంలో భువనేశ్వరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి కుప్పంలో పర్యటించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు విమానా శ్రయం చేరుకొని అక్కడినుండి రోడ్డుమర్గంలో శాంతివురం మండలం రాళ్ళబుదుగురు గ్రామంలో వెలసిన కోదండ రామస్వామి బ్రహ్మోత్సవల్లో పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అత్యంత వైభవంగా నిర్వహించిన బ్రహ్మ రథోత్సవం కార్యక్రమంలో భక్తులతో పాటు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. తమ గ్రామంలో నిర్వహిస్తున్న స్వామి వారి రథో త్సవం లో పాల్గొన్న భువనేశ్వరి కి ఆలయ పండితులు వేద మంత్రాల తో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు అంతకుముందు నియోజకవర్గం కి విచ్చేసిన భువనేశ్వరికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఘనంగా స్వాగతం పలికారు. అక్కడినుండి కదిరిముతనపల్లి గ్రామంలో కురభ కులస్తులు ఆరాధ్య దైవం సిద్దేశ్వర స్వామి పెద్ద దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు. 12 సంవత్సరాలకు ఒక్కసారి జరువుకునే ఈ పెద్ద దేవర కి కురభ కులస్తులు భారీగా తరలివచ్చారు. సుమారు 5 లక్షల మంది పాల్గొంటా రని అంచనా వేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ థో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు. ఇంత భారీ సమూహం కుప్పం ప్రాంతంలో చేరడం అరుదు.

## బాబు కోసం జనసేన : అంబటి సెటైర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ, జనసేన పార్టీ నేతల మధ్య ట్విట్టర్ ని వేదికగా చేసుకుని విమర్శల పర్వం కొనసాగుతోంది. మరీ ముఖ్యంగా జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని పునస్కరించుకుని వైసీపీ నేతలు విమర్శలు చేస్తుంటే, వాటికి కౌంటర్ గా జనసైనికులు రెచ్చిపోతున్నారు. వాటి వివరాలు ఇవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏమాత్రం చిన్న అవకాశం దొరికిన వైసీపీ నేతలు ఎన్డీఏ కూటమి నేతలను టార్గెట్ చేస్తూనే ఉన్నారు. ముఖ్యంగా జనసేన పొత్తుతో గద్దెనెక్కిన టిడిపి కూటమిపై, అందులోనూ ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పైన తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూనే ఉన్నారు. పవన్ కళ్యాణ్ పై అంబటి షాకింగ్ ట్వీట్ తాజాగా అంబటి రాంబాబు జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తూ సెటైరికల్ గా ట్వీట్ చేశారు. బాబు కోసం వుట్టిన తమ్ముడు పార్టీకి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అంటూ ఏపీ సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను తన పోస్టులో అంబటి రాంబాబు ట్యాగ్ చేశారు. అంబటి రాంబాబును టార్గెట్ చేస్తున్న జనసేన నాయకులు ఇక పవన్ కళ్యాణ్ పెట్టిన జనసేన పార్టీ కేవలం బాబు కోసమే వుట్టిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు పోస్ట్ చేయడం జనసేన కార్యకర్తలకు, నేతలకు ఆగ్రహం తెప్పిస్తోంది. దీంతో వారు అంబటి రాంబాబును టార్గెట్ చేసి సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేస్తున్నారు. జగనన్న దగ్గర పాలేరు జీవితాన్ని అనుభవిస్తున్న మీకు ఇదే ఆహ్వానం అంటూ జనసేన కార్యకర్తలు విరుచుకుపడుతున్నారు. మీ ఏడుపే మా ఎదుగుదల అంటూ రివర్స్ ఎటాక్ రండి మా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు మీకు కాస్త కక్క బువ్వ పెడతామంటూ పోస్టులు చేస్తున్నారు. ఇక మరికొందరు మీ ఏడుపే మా జనసేన ఎదుగుదల ఇంకా గుక్క పెట్టి ఏడవండి ప్రతిపక్ష హోదా కోసం అడుక్కోకుండా ఎందుకు మీకు ఇలాంటి ట్వీట్స్ అంటూ టార్గెట్ చేస్తున్నారు. బాబుని లేపేసి శవాల మీద వుట్టిన పార్టీకి కూడా ఆవిర్భావ దినోత్సవ ఆలస్య శుభాకాంక్షలు అంటూ రకరకాలుగా ట్వీట్లు చేస్తున్నారు.

## టమాటా జ్యూస్ ఫ్యాక్టరీపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భూ సమస్యలతో టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం నాలుగు నెలలుగా ఆలస్యం అయ్యిందని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆరు నెలల్లో టమాటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. మళ్లీ సీఎం చంద్రబాబు చేతుల మీదుగానే ప్రారంభిస్తామని చెప్పారు. రూ. 11 కోట్లతో టమాటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక రోజుకు 15 టన్నులు ప్రాసెసింగ్ అవుతుందన్నారు. టమాటాతో పాటు ఈ యూనిట్‌లో ఇతర పండ్ల ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసుకోవచ్చని మంత్రి టీజీ భరత్ తెలిపారు.ఇక నుంచి రైతులు గిట్టుబాటు ధర లేక టమాటాను రోడ్లమీద పారబోసే పరిస్థితి ఉండదని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈ ఐదేళ్ల లో ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రూ.30 వేల కోట్ల పెట్టుబడులు రావాలని సీఎం చంద్రబాబు నుంచి అదేశాలు వచ్చాయని అన్నారు. ఓర్వకల్లులో స్టీల్ ఫ్యాక్టరీని వచ్చే నెల 19వ తేదీన సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు. ఇతర పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ అనేది.. ఇండియా మ్యాప్‌లో కనిపించేది కాదని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.




# తెలంగాణ గ్రూప్ -3 ఫలితాలు విడుదల

● 1,365 పోస్టుల భర్తీకి కోసం టీజీపీఎస్సీ రాత పరీక్షల నిర్వహణ ● ఈ పోస్టుల కోసం 5.36 లక్షల మంది దరఖాస్తు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టు టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 1,365 గ్రూప్-3 సర్వీసుల పోస్టుల భర్తీకి కోసం టీజీపీఎస్సీ రాత పరీక్షలు నిర్వహించగా.. ఈరోజు ఫలితాలను రిలీజ్ చేసింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈ పోస్టుల కోసం 5.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 50.24 శాతం మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. గ్రూప్-3లో టాప్ ర్యాంకర్(పురుషులు) 339.24 మార్కులు, గ్రూప్-3లో మహిళా టాప్ ర్యాంకర్కు 325.15 మార్కులు వచ్చాయి. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్సైట్ ద్వారా చెక్ చేసుకోవచ్చిన టీజీపీఎస్సీ అధికారులు పేర్కొన్నారు. కాగా.. ఈ నెలలోనే గ్రూప్ 1, గ్రూప్ -2 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఈనెల 10, 11 తేదీల్లోనే గ్రూప్ 1 మెయిన్ ఫలితాలు, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులను టీజీపీఎస్సీ రిలీజ్ చేసింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్ – 1 ఫలితాలను మార్చి 10న టీజీపీఎస్సీ విడుదల చేసింది. గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు విడుదలైన తర్వాతి రోజే గ్రూప్ -2 ఫలితాలను కూడా విడుదల చేసింది టీజీపీఎస్సీ. ఈనెల 11న గ్రూప్-2 ఫలితాలు విడుదలయ్యాయి. గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్ 2 టాపర్కు అత్యధికంగా 447 మార్కులు వచ్చాయి. జనరల్ ర్యాంకులతో పాటు ఫైనల్ కీ కూడా విడుదలైంది.

# జగదీష్ రెడ్డి చేసింది ముమ్మాటికీ తప్పే

● స్పీకర్‌ను విమర్శించడం బీఆర్ఎస్‌కి మంచిది కాదు ● శాసన సభ మొత్తానికి అధిపతి స్పీకర్
● జగదీష్ రెడ్డి స్పీకర్ కి క్షమాపణలు చెప్పాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం.. స్పీకర్ మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును సభ మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు అని చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు.

ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదు.. దానికి నిన్న ధర్నాలు చేయడం నియోజకవర్గాల్లో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలువుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఇక, రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలువునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారు అని అనేది అర్థం అవుతుంది.. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయి.. ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా విలు లేదు సత్య దూరం.. శాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనే అర్థం ఉంది.. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

# తెలంగాణలో మండుతోన్న ఎండలు

## మార్చిలోనే 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతల నమోదు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని.. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉన్నందున మరో 7 జిల్లాల్లోనూ శనివారం నుంచి ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు.

# సమస్యలను ఎత్తిచూపితే సస్పెండ్ చేస్తారా..?

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించకుండా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుడేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# జయకేతనం సభలో తెలంగాణ జనసేన సేవా కార్యక్రమం

● మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ● తెలుగు రాష్ట్రాలలో సరికొత్త రాజకీయాలకు జనసేన శ్రీకారం ● బహిరంగ సభ వేదిక వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ ● వేలాదిమందికి పంపిణీ చేసిన జనసైనికులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జనసేన విజయకేతనం సభలో తెలంగాణ జనసేన నాయకులు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం జనసేన 12వ ఆవిర్భావ సభ విజయకేతనం భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులకు చల్లని మజ్జిగ పంపిణీ చేసేందుకు నిర్ణయించారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా (పిఠాపురం) చిత్రాడ సభ వేదిక సమీపంలో ఆల్ ఇండియా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఇస్నాపూర్ టు చందానగర్ ( హైదరాబాద్) కమిటీ సభ్యుడు తికిరెడ్డి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డ ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ జనసేన నాయకులు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చిత్రాడ సభ వేదికకు చేరుకుంటున్న జన శ్రేణులకు, ప్రజలకు చల్లని మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా ఉమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సేవలందించాలన్న సదుద్దేశంతో పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవినీతి (వైసీపీ) రాజకీయాలపై సమర శంఖం పూరించిన పవన్ కళ్యాణ్ అవినీతి రాజ్యాన్ని కూల్చి వేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యే కారణమన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నవ్యాంధ్ర నిర్మాణానికి అడుగులు పడ్డాయి అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో సైతం జనసేన పోటీ చేస్తుందని తద్వారా తెలంగాణ ప్రజలకు సైతం జనసేన పార్టీ సేవలందిస్తుందని అన్నారు.






**తెలంగాణలో...**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి వృద్ధులకు వికలాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్ పల్లి మున్సిపల్ ఆఫీస్ దగ్గర జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్ , సత్యసాయి ,అడబాల షణ్ముఖ , బలిజేపల్లి శంకర్రావు ,వులగం సుబ్బు మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ పర్యటన..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వ భూమి కబ్జాపై ఇటీవల ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ విచారణ జరిపారు. దాదాపు 100 ఎకరాల మేర చెరువు భూమి ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదు అందింది. ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తక్షణమే స్పందిస్తున్నారు. గురువారం అల్వాల్ మండలంలోని తిరుమలగిరి గ్రామం లోతుకుంటలో రంగనాథ్ పర్యటించారు. ప్రభుత్వ భూమి కబ్జాపై ఇటీవల ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై అక్కడి వెళ్లి వివరాలు సేకరించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న ఈ స్థలం జనరల్ ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కింద నమోదుకాగా, కొందరు ప్రైవేటు వ్యక్తులు తమదని పేర్కొంటున్నారు. అయితే, వంద ఎకరాలకు పైగా ఈ భూమిలో ఎలాంటి కట్టడాలకు అనుమతులు ఇవ్వరాదని కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం అక్కడి నుంచి గండిమైసమ్మ మండలం దుండిగల్ చెరువు దిగువున ఉన్న లింగం చెరువు కాలువ పరిసరాలను, హఫీజ్పేట దగ్గర ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాను ఆయన పరిశీలించారు. హఫీజ్పేటలో టీడీఆర్ కింద లబ్దిపొంది ప్రభుత్వ భూమిని కబ్జా చేశారా అనే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆయన ఆదేశించారు.



# ప్రభుత్వంపై గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తి

● ఇచ్చిన హామీలు గాలికి.. ● రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్లతో తెలంగాణకు ప్రయోజనం ఏంటి? ● రాష్ట్ర రైతుల పరిస్థితి పై సీఎం నిర్లక్ష్యం ● కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ఆగ్రహం

తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేస్తూ, అక్కడి నుంచి రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ప్రభుత్వ స్థలాలు.. అమ్మితే ఖబడ్దార్

● వేలం పాటలో పాల్గొనే వారిపై తిరుగుబాటు తప్పదు ● తిరిగి ఆ భూములను స్వాధీనం చేసుకుంటాం
● యూనివర్శిటీ స్థలాలు..భవిష్యత్ తరాలకు అవసరం ● దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్కు ఫిర్యాదు చేస్తాం
● కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై రాష్ట్రపతికి లేఖ రాస్తాం ● అఖిల భారత ఓబీసీ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల హెచ్చరిక
● మద్దతు తెలిపిన ఎంపీ ఆర్.కృష్ణయ్య..పీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ పరిధిలో గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ను ఇచ్చింది. ఇట్టి స్థలాన్ని అమ్మవేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. శుక్రవారం కాచిగూడ అభినందన గ్రాండ్ నందు హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కృష్ణయ్య ప్రసంగించారు. సమావేశానికి అఖిల భారత బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకొని ప్రజల అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వ స్థలాలు– ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు. ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపేయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ/ ఎస్సి / ఎస్టి కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు, పేదలకు ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. పేదలకు పంచాలని కోరారు. ప్రభుత్వం గచ్చిబౌలి – ఇతర స్థలలో భూములు వేలం వేసి అమ్మలని చేస్తుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం. ఇట్టి స్థలాలు – హాస్టళ్ళు గురుకులాలు భవనాలు, యునివర్సిటీ భవనాలు ఇతర ప్రభుత్వ ఆఫీసులు నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అంతే గాక మొత్తం ప్రభుత్వ స్థలాలు అమ్మితే భావితరాలకు ఏమి మిగులుతుందని ప్రశ్నించారు. అంతే గాక ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కట్టడానికి వినియోగించాలి. ముఖ్యమంత్రి ఇప్పుడు గచ్చిబౌలి స్థలాలు అమ్ముతారు. విద్యార్థులు ఇలాగే ఉంటే భవిష్యత్తులో ఉస్మానియా యూనివర్సిటీలో 800 ఎకరాలు అమ్ముతారు. అందుకే విద్యార్థులు ఉద్యమించాలని పిలువునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మే నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అలాగే పార్లమెంటులో చర్చ లేవుతామని హెచ్చరించారు.

ఆల్ ఇండియా బీసీ విద్యార్థి సంఘ అధ్యకులు కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మడానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించక భోమని హెచ్చరించారు. స్వంత భవనాలు లేకపోవడం వలన ప్రభుత్వ ఆఫీసులు, హాస్టళ్ళు, పాఠశాలలు అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో దాలీ–దాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయవలసియుంది. మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత వనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం.

అలాగే 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత భవనాలు నిర్మించకపోవడంతో న్యాయం ఏమైనయుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ బేవర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు, గురుకురాలు సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. ఇది దేశానికి తీరని నష్టం. ఒకవేళ బలవంతంగా యూనివర్సిటీ భూమి అమ్మితే కొన్నవారిని అడుగుపెట్టనివ్వమని హెచ్చరించారు. త్వరలో వేలాదిమంది విద్యార్థులు ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ కార్యాలయం ముట్టడిస్తామని రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, రాజు నేత, మురళి కృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, అభినేష్, నందా గోపాల్, కోలా జనార్ధన్, ఉదయ్ నేత, బాల స్వామి. రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

DBS

## వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.

పూర్తి రుణ మొత్తాన్ని **24.03.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **24.03.2025న ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 28931042 | అనిల్ కుమార్ కటూరి | GOVERNERPET, VIJAYAWADA | 10.50 | 9.90 |
| 28931149 | ఔటుపల్లి శ్రీనివాస రావు | GOVERNERPET, VIJAYAWADA | 37.60 | 37.10 |
| 28924845 | బటాంట దాబొదర రావు | GOVERNERPET, VIJAYAWADA | 19.90 | 19.50 |
| 28930955 | డకే పూర్ణ చంద్ | GOVERNERPET, VIJAYAWADA | 21.80 | 20.50 |
| 96733369 | గోపిశెట్టి వి సుబ్రహ్మణ్యం | MACHILIPATNAM | 112.00 | 105.00 |
| 96733174 | మొహమ్మద్ సర్దార్ పాషా | MACHILIPATNAM | 65.25 | 64.25 |
| 96733208 | మొవ్వా ప్రవీణ్ కుమార్ | MACHILIPATNAM | 36.80 | 34.90 |
| 96733059 | పడమట శాంతి రత్నం | MACHILIPATNAM | 218.50 | 218.20 |
| 96733305 | పులిచర్ల రాజేష్ కుమార్ | MACHILIPATNAM | 23.60 | 22.50 |
| 96733110 | రాణా హరీశ్చంద్ర రావు | MACHILIPATNAM | 57.05 | 56.90 |
| 96732892 | మెడుంబాకుల బాలాజీ | MACHILIPATNAM | 43.00 | 42.20 |
| 96732908 | మెడుంబాకుల బాలాజీ | MACHILIPATNAM | 96.50 | 92.10 |
| 48227867 | అశోక్ తోర్తి | NANDIGAMA | 35.70 | 34.60 |
| 48238780 | చవట గురునాధం | NANDIGAMA | 103.70 | 99.20 |
| 48239071 | చవట గురునాధం | NANDIGAMA | 20.60 | 18.30 |
| 48226761 | మంచెం మణికంఠ | NANDIGAMA | 36.30 | 36.30 |
| 48239053 | ముంద్ర రామ | NANDIGAMA | 102.10 | 80.10 |
| 48238841 | పెనుబోయిన గోపి | NANDIGAMA | 12.80 | 12.50 |
| 48230812 | రామారావు యంద్రపల్లి | NANDIGAMA | 145.10 | 137.50 |
| 48227317 | శిలివేరు మల్లీశ్వరి | NANDIGAMA | 24.20 | 24.20 |
| 48239017 | యేసు ప్రభు దసర | NANDIGAMA | 31.10 | 30.10 |

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 56932157 | సాంబ శివరావు అట్లూరి | PEDAPULIPAKA | 141.40 | 115.80 |
| 56932333 | షేక్ రోహిత్ | PEDAPULIPAKA | 33.60 | 30.40 |
| 69638443 | ఆంజనేయ వర ప్రసాద్ మట్టా | SULTANNAGARAM GOLLAPALEM | 23.30 | 22.80 |
| 69624648 | అంజనీ కుమార్ లుక్కా | SULTANNAGARAM GOLLAPALEM | 11.10 | 10.70 |
| 69624763 | బతిన రామారావు | SULTANNAGARAM GOLLAPALEM | 86.50 | 85.40 |
| 69624684 | బతిన రామారావు | SULTANNAGARAM GOLLAPALEM | 15.50 | 15.40 |
| 69638346 | దుర్గా రమేష్ కొండిశెట్టి | SULTANNAGARAM GOLLAPALEM | 39.50 | 36.70 |
| 69625221 | జంపన కమలేశ్వర రావు | SULTANNAGARAM GOLLAPALEM | 11.90 | 11.70 |
| 69625124 | కలపల భరత్ కుమార్ | SULTANNAGARAM GOLLAPALEM | 12.00 | 11.70 |
| 69624958 | కలపల భరత్ కుమార్ | SULTANNAGARAM GOLLAPALEM | 21.00 | 19.50 |
| 69638188 | కొల్లూరి వెంకట దుర్గా కుమారి | SULTANNAGARAM GOLLAPALEM | 45.70 | 42.50 |
| 69624657 | కొండయ్య మట్టో | SULTANNAGARAM GOLLAPALEM | 16.50 | 16.30 |
| 69638115 | నీల గౌరి | SULTANNAGARAM GOLLAPALEM | 15.60 | 15.25 |
| 69625045 | పుట్టబోయిన కరుణ కుమార్ | SULTANNAGARAM GOLLAPALEM | 50.50 | 47.00 |
| 69638461 | సమయం రమేష్ | SULTANNAGARAM GOLLAPALEM | 387.20 | 365.40 |
| 69638470 | సమయం సరస్వతి | SULTANNAGARAM GOLLAPALEM | 339.80 | 312.95 |
| 69638276 | శీలం శ్రీనివాస్ | SULTANNAGARAM GOLLAPALEM | 26.20 | 26.20 |
| 69638540 | శీలం శ్రీనివాస్ | SULTANNAGARAM GOLLAPALEM | 69.20 | 66.20 |
| 69625267 | సురేష్ బాబు కపూరి | SULTANNAGARAM GOLLAPALEM | 11.40 | 10.40 |
| 69638300 | వేముల వెంకటేశ్వరమ్మ | SULTANNAGARAM GOLLAPALEM | 21.60 | 21.10 |
| 75439424 | నజియా షేక్ | TADEPALLE | 65.20 | 62.40 |
| 75439141 | షేక్ నాగుర్ బాబు | TADEPALLE | 38.00 | 36.40 |
| 75439080 | షేక్ నాగుర్ షరీఫ్ | TADEPALLE | 8.10 | 7.60 |
| 75439071 | షేక్ సల్మాన్ | TADEPALLE | 34.60 | 34.10 |
| 75439099 | వనపుర్ల విజయ్ కుమార్ | TADEPALLE | 69.50 | 68.20 |
| 79531769 | పోతిన విజయ్ కుమార్ | VIJAYAWADA | 55.60 | 53.40 |

తేదీ : 12.03.2025
స్థలం : చెన్నై

అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

## సైన్స్ డైరెక్ట్ ఏ ఐ - పరిశోధకులకు వరం!

ఇప్పుడు పరిశోధకుల శ్రమను తగ్గించడానికి డచ్ దేశానికి చెందినా ఎల్సీవర్ అనే పబ్లిషింగ్ కంపెని ఒక కృత్రిమ మేధా ఆధారిత టూల్ అయిన సైన్స్ డైరెక్ట్ ఏ ఐ ను ప్రవేశపెట్టింది. యావత్ ప్రపంచంలోనే ఈ రకమైన ఆవిష్కరణ ఇదే మొదటిసారి. ఇది పరిశోధకులకు గొప్ప వరం. వేల పుస్తకాలు నుండి లేదా లక్షల పేజీలలో ఉండే సమాచారాన్ని క్రోడీకరించి ఉపయోగే విషయాలను క్లుప్తంగా ఈ కొత్త టూల్ తయారు చేసి ఇవ్వగలదు. పరిశోధన అనేది ప్రపంచాన్ని ముందుకు నడిపే అత్యంత కీలకమైన కార్యకలాపాలలో ఒకటి. కానీ, ఇది తేలికైన పని కాదు. ఒక కొత్త విషయాన్ని కనుగొనడం, ఏదైనా అంశంపై లోతైన అవగాహన పొందడం, లేదా శాస్త్రీయంగా ధృవీకరించడం కోసం పరిశోధకులు అనేక దశల్లో శ్రమించాలి. ముఖ్యంగా, పరిశోధన చేయడంలో పెద్ద ఎత్తున సమాచారం సేకరించడం, వేలాది లేదా లక్షల సంఖ్యలో పేజీలను చదవడం, వాటిని విశ్లేషించడం వంటి అంశాలు చాలా క్లిష్టమైనవి. ప్రతి పరిశోధనలో డేటా అత్యంత కీలకం. డేటా లేనిదే ఏ పరిశోధన కూడా ముందుకు సాగదు. కానీ, ఈ డేటాను సేకరించడం సులభమైన పని కాదు. దీని కోసం పరిశోధకులు పుస్తకాలు, జర్నల్స్, కాన్ఫరెన్స్ పేపర్లు, వెబ్సైట్లు, మరియు ఇతర ప్రసిద్ధ డేటాబేస్ల నుండి సమాచారం సేకరించాలి. కొన్ని సార్లు, డేటా పూర్తిగా అందుబాటులో ఉండదు, దాని కోసం పెద్ద మొత్తంలో రీసెర్చ్ చేయాల్సి ఉంటుంది. పరిశోధన చేసే క్రమంలో పురాతన సిద్ధాంతాలను అధ్యయనం చేయడం కూడా అవసరం. అయితే, కొత్త పరిశోధనలను బాగా అర్థం చేసుకోవడానికి అప్డేటెడ్ సమాచారం కూడా అవసరం,. కొన్ని రకాల పరిశోధనలు చేయడానికి సంవత్సరాలు పట్టవచ్చు. డేటాను సేకరించడం, విశ్లేషించడం, పరిక్షలు నిర్వహించడం, మరియు వాటి ఫలితాలను సరిచూసి మరోసారి పరీక్షించడం లాంటి పనులు చాలా ఎక్కువ సమయం తీసుకుంటాయి.

పరిశోధన చేసే వ్యక్తికి ఎక్కువ సమాచారం అవసరం అవుతుంది. ఒక చిన్న విషయాన్ని తెలుసుకోవడానికి కూడా వేలాది పేజీలను చదవాల్సిన అవసరం ఉండొచ్చు. ఒక పరిశోధన చేసేటప్పుడు, సదరు విషయం గురించి పూర్తిగా అర్థం చేసుకోవాలి. ఒక శాస్త్రీయ భావనను మాత్రమే కాదు, దానితో సంబంధం ఉన్న ఇతర విషయాలను కూడా తెలుసుకోవాలి. ఒకే విషయం గురించి అనేక మంది శాస్త్ర వేత్తలు, పరిశోధకులు భిన్నంగా విశ్లేషణ చేస్తారు. అందుకే, వారి పత్రాలను చదివి, ఎవరి పరిశోధన ఎంతవరకు సమర్థనీయమో అర్థం చేసుకోవాలి. చాలా మంచి పరిశోధన జర్నల్స్లో ప్రచురితమవుతాయి. కానీ వాటిని పూర్తిగా చదవడం చాలా కష్టమైన పని. కొన్ని పుస్తకాలు వందలాది పేజీలు ఉంటాయి. అన్ని చదవడానికి చాలా సమయం పడుతుంది.

దీని తర్వాత పరిశోధనలో ఒక ముఖ్యమైన దశ డేటాను విశ్లేషించడం. ఇది శ్రమతో కూడిన పని. పెద్ద మొత్తంలో డేటా సేకరించిన తర్వాత, అందులో అవసరమైన సమాచారం ఏది అనే విషయంలో స్పష్టత ఉండాలి. అపోహలు, తప్పుదారులు, లేదా అప్రాసంగిక డేటాను తొలగించాలి. ఇప్పుడున్న యంత్ర అభ్యాసం (మెషిన్ లెర్నింగ్ ), డేటా మైనింగ్ (డేటా మైనింగ్ ) లాంటి టెక్నాలజీలు ఉపయోగించి పరిశోధన వేగవంతం చేయవచ్చు. కానీ, వీటిని ఉపయోగించడానికి ప్రత్యేక శిక్షణ అవసరం.

పరిశోధన పూర్తయిన తర్వాత, దానిని పత్రంగా తయారు చేయడం మరో ప్రధాన పని. ఇది కూడా చాలా కష్టతరమైనది. పరిశోధన ఎలా జరిగిందో పూర్తిగా వివరించాలి. ఏఏ పద్ధతులు అనుసరించామో స్పష్టంగా పేర్కొనాలి. పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నల్స్లో ప్రచురించడానికి కొన్ని ప్రమాణాలు ఉంటాయి. ప్రతి జర్నల్కి తనతనికే ప్రత్యేకమైన నిబంధనలు ఉంటాయి. పరిశోధన పత్రం సిద్ధమైన తర్వాత, అనేక మంది నిపుణులు దానిని సమీక్షిస్తారు. ఏదైనా లోపం ఉంటే, తిరిగి మార్చి సమర్పించాలి. ఇది చాలా సమయం తీసుకుంటుంది.

నిజానికి ఈ పరిశోధనల సమయంలో పరిశోధకులు శారీరక,మానసిక ఒత్తిడికి కూడా బీలోనవుతూ ఉంటారు. ఎప్పటికప్పుడు కొత్త సమాచారం కోసం వెతకడం, కొత్త పరిశోధనలు చేసేందుకు ప్రేరణ పొందడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది. కొన్ని పరిశోధనలలో ఫలితాలు రావడానికి చాలా సమయం పడుతుంది. చాలామంది పరిశోధకులు రోజుకు 10-12 గంటలు కష్టపడాల్సి వస్తుంది. దీని వలన మానసిక మరియు శారీరక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ సమయంలో ఈ సైన్స్ డైరెక్ట్ తప్పకుండా పరిశోధకులకు ఎంతో తోడ్పడుతుంది.

పరిశోధన అనేది మనిషి అభివృద్ధికి బలమైన ఆధారం. ప్రతి కొత్త ఆవిష్కరణ, ప్రతి కొత్త సాంకేతికత, మరియు ప్రతి శాస్త్రీయ పురోగమనం వెనుక పరిశోధన ఒక కీలకమైన పాత్ర పోషిస్తుంది. ప్రపంచంలోని దేశాలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు పరిశోధనను ప్రోత్సహించడం వల్ల విజ్ఞానం పెరుగుతోంది, కొత్త కొత్త పరిష్కారాలు దొరుకుతున్నాయి, మరియు సమాజం ముందుకు సాగుతోంది. ప్రపంచ పురోగమనానికి కీలకమైన పరిశోధనా రంగంలో కృత్రిమ మేధ కూడా భాగం కావడం హర్షనియమైన అంశం. ఇప్పటివరకు కృత్రిమ మేధ వల్ల మనిషి సామర్థ్యాలు తగ్గిపోతాయన్న వాదన ఒక వైపు, ఇంకో వైపేమో దీని వల్ల ఉద్యోగాలకు అభద్రత వాటిల్లుతుందన్న భయం ఇంకో వైపు వినిపిస్తూ ఉంది. ఈ సందర్భంలో ప్రపంచ దిశను మార్చే ఆవిష్కరణలకు కారణమయ్యే పరిశోధన లో కృత్రిమ మేధను ఇలాంటి ప్రభావవంతమైన సాధనంగా ప్రవేశపెట్టడం మాత్రం పూర్తిగా ఆహ్వానించాల్సిన విషయం. దీని వల్ల పరిశోధన ఇంకా సులభతరమవుతుంది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది ప్రస్తుత శాస్త్ర పరిశోధనలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే సాంకేతిక సాధనం. ఇది పరిశోధకులు తమ డేటాను విశ్లేషించడానికి, కొత్త అభిప్రాయాలను కనుగొనడానికి, మరియు పరిశోధనను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతోంది. మానవులు సంవత్సరాలు పట్టే పరిశోధనలను ఈ కృత్రిమ మేధ కేవలం కొన్ని గంటల్లో పూర్తి చేయగలదు.

అభివృద్ధి చెందుతున్న భారత దేశ ప్రగతికి కూడా పరిశోధనలో చోటు చేసుకున్న ఈ కీలకమైన ఘట్టం ఎంతో ఉపయోగపడుతుంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి పరిశోధన కీలకం. ప్రతి రంగంలోనూ నూతన ఆవిష్కరణలు, ఆధునిక టెక్నాలజీ అభివృద్ధి, మరియు సమర్థవంతమైన పరిష్కారాలు పరిశోధన ద్వారానే సాధ్యమవుతాయి. వివిధ రంగాలకు సంబంధించిన అధిక నాణ్యత గల పరిశోధన పత్రాలు, వివిధ అంశాలపై లోతైన సమాచారం అందించే పుస్తకాలు, గతంలో ప్రచురించబడిన పత్రాలు మరియు పుస్తకాల సేకరణబీ ఇలా ఎందులో నుండి అయినా సరే అవసరమైన సమాచారాన్ని,విశ్వసనీయత ఉన్న విషయాలను మాత్రమె అందిస్తుంది సైన్స్ డైరెక్ట్. ఈ సైన్సెరెక్ట్ ద్వారా, పరిశోధకులు ప్రపంచవ్యాప్తంగా ఇతర పరిశోధకులతో కనెక్ట్ అవ్వగలరు, తమ పరిశోధనలను పంచుకోగలరు, మరియు సహకార అవకాశాలను పొందగలరు. సైన్సెరెక్ట్ విద్యార్థులు మరియు అధ్యాపకులకు నాణ్యత గల కంటెంట్ను అందించి, బోధన మరియు అభ్యాస ప్రక్రియలను మెరుగుపరుస్తుంది. పైకి పరిశోధకులకు మాత్రమే ఎక్కువగా ఉపయోగపడే విషయంగా కనబడినా, విస్తృత విషయ సమాచారం మీద పని చేసే ఎవరికైనా ఈ సైన్స్ డైరెక్ట్ ఒక పరిష్కారంగా ఉంటుంది. సైన్స్ డైరెక్ట్ వల్ల పరిశోధకుల శ్రమకు కొంత ఓదార్పు అయితే దక్కుతుంది!

# స్టాలిన్ ఎన్నికల జిమ్మిక్కులు పని చేస్తాయా?

- ఏదో ఒక వివాదాన్ని 2026 ఎన్నికల కోసం ఎట్టుకోవడమే స్టాలిన్ లక్ష్యం
- బిజెపిని ఎదుర్కోవడం స్టాలిన్ కి తలకు మించిన భారమే
- విజయ్ లాంటి నటులు మద్ధతు త్వరలో బిజెపికి వచ్చినా ఆశ్చర్యం లేదు
- స్టాలిన్ వ్యక్తిగత బిజెపి వ్యతిరేకతను తమిళనాడు ప్రజల మీద బలవంతంగా రుద్దుతున్నారు
- అన్నామలై కూడా బలమైన బిజెపి నేత గానే ఎదుగుతున్నాడు



**తేజస్వి**
**హైదరాబాద్**

ఇప్పుడు భారతదేశం మొత్తంలో ఎక్కువగా వినపడుతున్న రాష్ట్రం,ఎక్కువగా ఏదో ఒక వివాదాస్పద అంశంతో కనిపిస్తున్న ముఖ్యమంత్రి ఎవరంటే తడుముకోకుండా తమిళనాడు,స్టాలిన్ అనే ఎవరైనా చెప్తారు. ఒక సారి హిందీ మీద విరుచుకుపడతాడు, ఇంకో సారి డిలిమిటేషన్ మీద చిందులు తొక్కుతాడుబీ ఏది దొరకకపోతే తాజాగా ప్రకటించినట్టు రూపాయి బదులు తమిళ భాషలోనే రూపాయి ముద్ర ఉండటం లాంటి సంచలన వార్తలు వెలువరిస్తూ ఉంటాడు. నిజానికి స్టాలిన్ చర్యల వల్ల తమిళనాడులో వచ్చే మార్పు ఏమైనా ఉందా? రాజకీయంగా పరిశీలిస్తే అధికారం కోసం ముఖ్యంగా ఎన్నికలు దగ్గర పడుతున్నప్పుడు సాధారణంగానే నాయకులు ఎన్నో జిమ్మిక్కులు చేస్తారు. కాకపోతే స్టాలిన్ సంచలనాల వ్యూహంతో 2026 ఎన్నికల్లో విజయానికి తమిళనాడు ప్రజల వోటు బ్యాంకును కోల్పోకుండా ఉండటానికి వరుసగా ఇన్ని వివాదాలు సృష్టిస్తున్నాడన్నది స్పష్టమే. ఇప్పటికే బిజెపి దక్షిణ భారత దేశంలో కూడా తన బలాన్ని నిర్మించుకుంటూ ఉంది. బిజెపితో తలపడటం అంత సులభం కాదు. ఉన్న జాతీయ పార్టీలలో బిజెపి అంత నిబద్ధతతో, అంకితభావంతో పని చేసే పార్టీలు కనబడటం లేదు. ఆర్థికంగా కావొచ్చు, సభ్యుల క్రమశిక్షణ వల్ల కావచ్చుబీఏ కోణంలో చూసినా బిజెపి వర్క్ ప్లాన్ ను తిప్పి కొట్టే మొనగాళ్ళు మాత్రం ఇప్పుడప్పుడే వచ్చే అవకాశం లేదని భారత రాజకీయాలు ఒక్కో ఎన్నికతో స్పష్టం చేస్తూనే ఉన్నాయి. కాని స్టాలిన్ ఏ ధీమాతో ఇవన్ని చేస్తున్నాడు? మిగిలిన రాష్ట్రాల రాజకీయాల కన్నా తమిళ రాజకీయాలు ఎలా భిన్నం? ఈ సారి స్టాలిన్ వ్యూహంను బిజెపి ఎలా ఎదుర్కొంటుంది?

తమిళనాడు రాజకీయాలపై ద్రవిడ ఉద్యమం చాలా ప్రభావం చూపింది. 20వ శతాబ్దంలో పెరియార్ రామసామి నాయకత్వంలో "ఆత్మ గౌరవ" ఉద్యమం ప్రారంభమైంది. ద్రవిడ ఉద్యమం ద్వారా సమానత్వం, హిందీ వ్యతిరేకత, బ్రాహ్మణ్యానికి వ్యతిరేకంగా ఉద్యమాలు సాగాయి. ఈ ఉద్యమం వల్లనే ద్రవిడ కజగం (డి కె ) ఏర్పడింది. దానినుంచి విడిపోయి సి.ఎన్. అన్నాదురై 1949లో ద్రవిడ మున్నేట్ర కజగం (డి ఎం కె )ను స్థాపించారు. 1950, 1960ల కాలంలో డీఎంకే ప్రజల్లో మంచి ఆదరణ సంపాదించుకుంది. 1967లో డీఎంకే అధికారంలోకి వచ్చింది. ద్రవిడ రాజకీయాలు తమిళ ప్రజల్లో బలంగా ప్రస్థానం చేసుకున్నాయి. 1969లో అన్నాదురై మరణంతో ఎం. కరుణానిధి ముఖ్యమంత్రి అయ్యారు. డీఎంకే నాయకత్వంలో తమిళనాడులో హిందీ వ్యతిరేక ఉద్యమాలు, పేదల కోసం పథకాలు చేపట్టడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. కరుణానిధి 1970-90లలో డీఎంకేను బలోపేతం చేశారు. అయితే 1972లో ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) పార్టీ నుండి బయటకు వెళ్లి అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏ ఐ ఏ డి ఎం కె ) స్థాపించారు. 1980లలో ఏ ఐ ఏ డి ఎం కె అధికారం లో ఉండగా, డీఎంకే ప్రతిపక్షంలో కొనసాగింది. 1989లో మళ్లీ డీఎంకే అధికారంలోకి వచ్చింది. కానీ 1991లో రాజీవ్ గాంధీ హత్య కారణంగా డీఎంకే ఓటమిని ఎదుర్కొంది. ఎంకే స్టాలిన్ కరుణానిధి కుమారుడు. ఆయన చిన్న వయసులోనే డీఎంకేలో చురుకైన కార్యకర్తగా పేరుపొందారు. 1984లో చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. అయితే, 1996లో చెన్నై మేయర్గా ఎన్నికయ్యారు. ఆయన పాలనలో చెన్నై నగర అభివృద్ధికి మంచి ప్రణాళికలు అమలయ్యాయి. 2001, 2011 ఎన్నికల్లో డీఎంకే ఓటమి పాలైంది. అయితే 2006లో డీఎంకే తిరిగి అధికారంలోకి వచ్చింది. స్టాలిన్ 2009లో ఉప ముఖ్యమంత్రి గా పనిచేశారు. 2016 ఎన్నికల్లో డీఎంకే విజయం సాధించలేకపోయింది కానీ స్టాలిన్ ఆ పార్టీని సమర్థంగా నడిపించారు.

2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే తిరిగి అధికారంలోకి వచ్చింది. ప్రధానంగా కరోనా మహమ్మారి సమయంలో తమిళనాడు ప్రభుత్వ వైఫల్యాలు, ఎడప్పాడి పాలనపై అసంతృప్తి, డీఎంకే ప్రచార వ్యూహం విజయానికి కారణమయ్యాయి. డీఎంకే 234 స్థానాలలో 159 స్థానాల్లో గెలిచి, స్టాలిన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఒక్క తమిళనాడు ప్రాంతీయ వాదాన్ని,వేర్పాటు వాదాన్ని మాత్రమే తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రస్తుతం ప్రయోగిస్తున్న అస్త్రాలుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే బిజెపి మీద వ్యతిరేకతను అన్ని స్థాయిల్లో ఉధృతంగా పెంచి, ప్రజల మనసుల్లోకి కూడా బిజెపిని రానివ్వకుండా చేయడమే స్టాలిన్ వ్యూహం కావొచ్చు.

బిజెపి స్టైలే వేరు. బిజెపి బలపడటానికి ఎన్నో వ్యూహాలు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రస్తుతానికి అన్నామలై కూడా బలమైన బిజెపి నేతగానే తమిళనాడులో ఎదుగుతున్నాడు. చదువుకున్నవాడు,స్టాలిన్ ప్రతి వ్యూహాన్ని బహిరంగంగానే తిప్పి కొట్టగలవాడు. కాని ద్రావిడ ఉద్యమంతో బలపడిన తమిళనాడులో పూర్తి విజయం సాధించడానికి ఇంకెన్నో వ్యూహాలు కూడా అవసరమే. బీజేపీ తన బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రాంతీయ పార్టీలతో కలిసి పనిచేయడం అనేది విజయానికి కీలకమైన వ్యూహం. తమిళనాడులో ఏ ఐ ఏ డి ఎం కె తో సంబంధాలను బలోపేతం చేయడం లేదా కొత్తగా ఎమ్.జి.ఆర్ మక్కల్ కచ్చి వంటి చిన్న పార్టీలను కలిపి బలమైన కూటమిని ఏర్పాటు చేయడం కూడా ఒక మార్గం. ఇప్పటికే విజయ్ లాంటి నటుడు బిజెపికి కూడా సమీప భవిష్యత్తులో మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. తమిళనాడులో బీజేపీకి జనమాధ్యమంలో బలమైన స్థానిక నాయకులు అవసరం. అనేకమంది ప్రముఖులు (సినిమా, వ్యాపారం, సామాజిక కార్యకర్తలు) పార్టీలో చేరేలా చేయాలి. డీఎంకే ప్రభుత్వంలోని అవినీతి ఆరోపణలు, లంచగొండితనం, ప్రజలకు నష్టమయ్యే విధానాలను ప్రజలకు తెలియజేయడం ద్వారా బీజేపీ డీఎంకేను బలహీనపరచగలదు. తమిళనాడులో హిందుత్వ భావజాలాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లడం కంటే దాన్ని తమిళ సంస్కృతికి అనుగుణంగా సమయోచితంగా ప్రచారం చేయడం అవసరం. హిందీ వ్యతిరేకత, ద్రవిడ ఉద్యమ ప్రాబల్యాన్ని దృష్టిలో ఉంచుకుని, తమిళ దేవాలయ సంరక్షణ, సంస్కృతిని కాపాడే విధంగా హిందుత్వాన్ని ప్రచారం చేయడం ముఖ్యమైన వ్యూహం. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో యువతకు లభిస్తున్న అవకాశాలను తమిళనాడు యువతలో విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా బీజేపీ ఓటు బ్యాంకును పెంచుకోవచ్చు.

తమిళనాడు ప్రజలు ద్రవిడ మున్నేట్ర భావజాలాన్ని బలంగా నమ్ముతారు. బీజేపీ ద్రవిడీయతను వ్యతిరేకించే పార్టీగా ప్రజలు భావిస్తే, విజయం కష్టమే. తమిళనాడు ప్రజలు ద్రవిడ మున్నేట్ర భావ జాలాన్ని బలంగా నమ్ముతారు. బీజేపీ ద్రవిడీయతను వ్యతిరేకించే పార్టీగా ప్రజలు భావిస్తే, విజయం కష్టమే. వీటన్నింటినీ ఎదుర్కొనే స్థాయిలో బీజేపీకి స్థానికంగా బలమైన నేతలు, మద్దతుదారులు కావాలి. ఇవన్ని బిజెపి ముందున్న సవాళ్ళు. అయినా బిజెపి ఎప్పుడు అసాధ్యమనుకున్న చోట విజయ ఢంకాను మోగిస్తునే ఉంది. అందులోనూ ఇది కేవలం స్టాలిన్ వ్యతిరేకతగా మాత్రమె ఉండి, ప్రజల్లో బిజెపి మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా సరే డిల్లి ఎపిసోడే తమిళనాడులో కూడా పునరావృతమవుతుంది. ఎందుకంటే ఇంకా సంవత్సరం ఎన్నికలకు ఉన్న నేపథ్యంలో బిజెపి ఏ బలమైన ఆయుధాన్ని స్టాలిన్ పై ప్రయోగిస్తుందో, స్టాలిన్ జిమ్మిక్కులకు ఎలా చెక్ పెడుతుందో చూడాల్సిందే!

# యూనివర్సిటీ విద్యలో యువభారత నమోదు పెరగాలి !

- "భారత్లో నూతన విశ్వవిద్యాలయాల స్థాపన" పై నీతి ఆయోగ్ నివేదిక
- 2022 గణాంకాల ప్రకారం ప్రస్తుతం భారత్లో 1,160 యూనివర్సిటీలు
- కొన్ని కేంద్రపాలిత ప్రాంతాలలో కనిపించని వర్శిటీలు
- ఉన్నత విద్యకు దూరంగా మారుమూల ప్రాంతాలు
- భారత ప్రభుత్వ ఉన్నత విద్య భవిష్యత్తు ప్రణాళికలు అవశ్యం




**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా 2023లోనే భారత్ అవతరించడం, ప్రపంచ జనాభాలో ఆరవ వంతు భారతీయులే ఉండడం, భారతీయుల సగటు వయస్సు 28.4 ఏండ్లు ఉంటూ ముద్దుగా 'యువభారత్' అంటూ నోరారా పిలవడం చూస్తున్నాం. అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా అవతరిస్తూ ఉజ్వల భవిష్యత్తును కలిగిన దేశంగా నిలుస్తూ, (2011 గణాంకాల ప్రకారం) దేశంలో అక్షరాస్యత రేటు 74.04 శాతం, ప్రాథమిక పాఠశాల స్థూల నమోదు నిష్పత్తి దాదాపు (జిఈఆర్) 100 శాతంగా, ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (2021-22 ప్రకారం) 28.4 శాతం నమోదు కావడం చూస్తున్నాం. భారత ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం 2035 నాటికి ఉన్నత విద్యలో జిఈఆర్ 50 శాతానికి చేర్చడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నారు. 2021-22లో యూనివర్సిటీ విద్యలో 4.43 కోట్లుగా ఉన్న నమోదును 9 కోట్లకు పెంచడానికి ప్రస్తుతం ఉన్న యూనివర్సిటీల సంఖ్యను సహితం రెట్టింపు చేయవలసిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. భారతీయ యువతను నైపుణ్యం కలిగిన విద్యావంతులుగా మార్చడంలో భారత్ విజయం సాధిస్తే 2047 నాటికి మన దేశం "వికసిత్ భారత్" స్థాయికి ఎదుగుతుందనడంలో అతిశయోక్తి లేదు.

2022 గణాంకాల ప్రకారం ప్రస్తుతం భారత్లో 1,160 యూనివర్సిటీలు ఉన్నాయని, ఇందులో 52 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 808 రాష్ట్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 152 జాతీయ స్థాయి విద్యా సంస్థలు, 06 రాష్ట్ర స్థాయి సంస్థలు ఉన్నాయి. మన దేశంలో 418 ప్రభుత్వ యూనివర్సిటీలు, 390 ప్రైవేట్ యూనివర్సిటీలు, 80 ప్రైవేట్ డీమ్డ్ యూనివర్సిటీలు, 44 ప్రభుత్వ డీమ్డ్ యూనివర్సిటీలు, 18 ఓపెన్ యూనివర్సిటీలు(ఇందులో ఒక్కటి మాత్రమే ప్రైవేట్) ఉన్నాయి. అంటే దాదాపు 470 ప్రైవేట్ యూనివర్సిటీలు ఉండగా, అన్నీ కలుపుకొని దాదాపు 530 ప్రభుత్వ (రాష్ట్ర/కేంద్ర) యూనివర్సిటీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా విస్తరించిన 1,160 యూనివర్సిటీల్లో 680 పట్టణ ప్రాంతాల్లో, 480 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. మన దేశ జనాభాలో 66 శాతం గ్రామీణంలో ఉండగా 41 శాతం మాత్రమే ఆ ప్రాంతాల్లో ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో 34 శాతం జనాభా ఉండగా 59 శాతం యూనివర్సిటీలు ఈ పట్టణాల్లో నెలకొల్పడం జరిగింది. భారత్లో ఉన్న 47,947 కళాశాలల్లో 60 శాతం గ్రామీణంలో, 40 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. అధిక యువత నివసించే గ్రామీణ ప్రాంతాల్లో యూనివర్సిటీలు, కాలేజీలు పెరిగితే గ్రామీణ యువత కూడా ఉన్నత విద్యాభ్యాసం వైపు మొగ్గుచూపే అవకాశం ఉంటుందని గమనించాలి.

అత్యధికంగా రాజస్థాన్లో 93, గుజరాత్లో 91, యూపీలో 87 యూనివర్సిటీలు ఉండగా, అండమాన్ నికోబార్/లక్ష్యద్వీప్/దాద్రా నగర్ హవేలి/దయ్యూ దమన్లలో ఒక్క యూనివర్సిటీ కూడా లేకపోవడం విచారకరం. జనాభా ప్రాతిపదికన ఈశాన్య రాష్ట్రాల్లో తక్కువ జనాభా ఉన్నప్పటికీ ఎక్కువ ఉన్నత విద్యా సంస్థలు ఉండడం, యూపీ/బీహార్/ఏపీ/ చత్తీస్ఘడ్లలో అధిక జనాభా ఉన్నప్పటికీ దానికి తగినట్లుగా కాకుండా తక్కువ విద్యా సంస్థలు ఉండడం గమనార్హం. దేశవ్యాప్తంగా జిల్లాల వివరాలను గమనిస్తే అత్యధికంగా జైపూర్ జిల్లాలో 35, బెంగుళూరులో 25, అహ్మదాబాదు జిల్లాలో 21 యూనివర్సిటీలు ఉన్నాయి. మన దేశంలోని 160 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ మాత్రమే ఉండగా, దాదాపు 380 జిల్లాల్లో (ముఖ్యంగా యూపీ, ఎంపీ, ఈశాన్య రాష్ట్రాల్లో) ఒక్క యూనివర్సిటీ కూడా లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. నగరాల వారిగా కాలేజీల్లో బెంగుళూరు అర్బన్లో 1,118 కాలేజీలు, జైపూర్లో 740, పూనెలో 628 కాలేజీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 29 జిల్లాల్లో ఒక్క కాలేజీ కూడా లేకపోవడం, 85 జిల్లాల్లో ఐదు కన్న తక్కువ కాలేజీలు ఉండడం గమనించవచ్చు. ఆంధ్ర ప్రదేశ్లో 60 యూనివర్సిటీలు/కేంద్రీయ స్వయం ప్రతిపత్తి ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయి. అదే విధంగా తెలంగాణలో 28 యూనివర్సిటీలు/ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయి.

హిమాలయన్, ఈశాన్య ప్రాంతాలకు చెందిన 14 యూటీ/రాష్ట్రాలకు చెందిన 169 జిల్లాల్లో యూనివర్సిటీలు, ఉన్నత విద్య బోధించే కళాశాలలు ఏర్పాటు చేయవలసిన అగత్యం ఏర్పడింది. ఈ ప్రాంతాల్లో 167 యూనివర్సిటీలు, 2,293 కాలేజీలు ఉన్నాయి. ఈ మారుమూల ప్రాంతాల్లో కెల్లా అత్యధికంగా డెహ్రాడూన్లో 19 యూనివర్సిటీలు, 132 కాలేజీలు ఉన్నాయి. ఇలాంటి మారుమూల ప్రాంతాలకు చెందిన 116 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ కూడా లేకపోవడం, 23 జిల్లాల్లో ఒక్క కాలేజీ కూడా లేకపోవడం గమనార్హం. భారత ప్రభుత్వం గుర్తించిన ఆస్పిరేషనల్ జిల్లాలు లేదా ఆకాంక్ష కలిగిన 112 జిల్లాల్లో 74 జిల్లాల్లో యూనివర్సిటీలు లేకపోవడం, 43 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ మాత్రమే ఉండడం గమనించారు. ఈ వర్గంలో కేవలం రాంచీలో మాత్రమే 18 యూనివర్సిటీలు ఉన్నాయి.

**నూతన యూనివర్సిటీల స్థాపనకు ఊతం:**

దేశవ్యాప్తంగా 2015-16లో 755 యూనివర్సిటీలు ఉండగా, 2022 నాటికి వాటి సంఖ్య 1,160కి పెరగడం జరిగింది. ప్రస్తుతం ఒక లక్ష (18 - 23 ఏండ్ల) యువతకు 0.8 యూనివర్సిటీలు ఉండగా, 33 కళాశాలలు ఉన్నాయి. చండీఘర్లో ఒక లక్ష యువతకు 17 యూనివర్సిటీలు ఉండగా, యూపీ/బీహార్/ఛత్తీస్ఘడ్ రాష్ట్రాల్లో ఒకటి కన్న తక్కువగా నమోదు అయ్యాయి. లక్ష యువ జనాభాకు అరుణాచల్లో 1,692 కాలేజీలు ఉండగా, ఛత్తీస్ఘడ్/ఏపీల్లో ఒక్క కాలేజీ మాత్రమే ఉన్నది. ఉన్నత విద్యలో జీఈఆర్ 28.4 శాతం ఉండగా, ఇందులో మహిళలకు 28.5 శాతం, పురుషులకు 28.3 శాతంగా నమోదు అయ్యింది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలు/యూటీల్లో జీఈఆర్ దేశ సగటు కన్న తక్కువగా ఉండగా, తమిళనాడులో అత్యధికంగా 47 శాతం ఉన్నది. మొత్తంగా 10 రాష్ట్రాల్లో జీఈఆర్ ఒకటి కన్న తక్కువగా నమోదు కావడం విచారకరం.

ఇప్పటికీ ఒక్క యూనివర్సిటీ కూడా లేని మూడు యూటీల్లో యూనివర్సిటీలను నెలకొల్పడం లేదా ప్రస్తుత కళాశాలలకు స్వయం ప్రతిపత్తి కలిపించడం లేదా డీమ్డ్ యూనివర్సిటీలుగా మార్చడం జరగాలి. ఒక్క యూనివర్సిటీ కూడా లేని 380 జిల్లాల్లో నెలకొల్పిన కాలేజీలను అప్గ్రేడ్ చేయడం లేదా క్లస్టర్ యూనివర్సిటీలుగా మార్చడం సత్వరమే జరగాలి. నేడు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పడం, మహిళా విద్యకు పెద్ద పీట వేయడం సత్వర అవసరంగా తోస్తున్నది. నేడు సేవలు అందిస్తున్న యూనివర్సిటీ/కాలేజీలతో పాటు నూతనంగా నెలకొల్పే యూనివర్సిటీలు లేదా కాలేజీల్లో అన్ని రకాలైన వసతులను కల్పించడం, విద్యతో పాటు నైపుణ్యాలను పెంచి పోషించడం జరగాలి. యువభారతాన్ని "నైపుణ్య భారతం"గా మార్చితేనే 2035 నాటికి 50 శాతానికి జిఈఆర్ చేరడంతో పాటు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధన కూడా సుసాధ్యం అవుతుంది. మన దేశంలో 34 యూనివర్సిటీలు, 113 ఉన్నత విద్యా సంస్థలు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నాయి.

మన దేశంలో 18 - 35 ఏండ్ల వయస్సు ఉన్న యువత 60 కోట్లు ఉన్నారు. వారందరికీ ఉన్నత విద్య అందితే రానున్న రోజుల్లో భారత భవిష్యత్తు ఘనంగా వెలుగొందుతుందని నమ్ముదాం. ముఖ్యంగా ఉన్నత విద్యా సంస్థలు లేని లేదా తక్కువగా ఉన్న మారుమూల ప్రాంతాల విశిష్టత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సాంస్కృతిక వారసత్వాలను కాపాడుకుంటూ ఉన్నత విద్యలో మన యువభారతం రాణిస్తూ, దేశ సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలి, ప్రపంచానికే మన "నైపుణ్య యువ భారతం" దారి దీపం కావాలని ఆకాంక్షిద్దాం.

# ట్రంప్ నేతృత్వం: అమెరికాపై పెరుగుతున్న వ్యతిరేకత

2025లో డొనాల్డ్ ట్రంప్ మరోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో, ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు మళ్లీ ముదిరాయి. కెనడా, భారత్, ఉక్రెయిన్ వంటి దేశాలు ఆయన విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. విదేశీ నేతలను అవమానించే వ్యాఖ్యలు, ఇతర దేశాల సంస్కృతులపై ద్వేషపూరిత ప్రసంగాలు, "అమెరికా ఫస్ట్" ధోరణి కారణంగా, ట్రంప్ పాలన అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలకు గురవుతోంది. ముఖ్యంగా కెనడా, భారత్, ఉక్రెయిన్ దేశాలతో ఆయన వైరం పెరిగింది. అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రదేశమైన కెనడా, ట్రంప్ పాలనలో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. వాణిజ్య ఒప్పందాలను మళ్లీ చర్చించాలన్న ట్రంప్ నిర్ణయం ఆర్థిక అస్థిరతను పెంచింది. కెనడా ప్రధానిని "బలహీనుడు" అని ట్రంప్ అవమానించడం ద్వైపాక్షిక సంబంధాలను మరింత దిగజార్చింది. కెనడియన్లు అమెరికా ఉత్పత్తులను వ్యంగ్యంగా "గ్రాండ్మా" అని పిలుస్తూ, తమ అసహనాన్ని ప్రదర్శిస్తున్నారు. అంతర్జాతీయ మీడియా, ముఖ్యంగా "ది గ్లోబ్ అండ్ మెయిల్", 'CBC న్యూస్" వంటి కెనడియన్ పత్రికలు ట్రంప్ విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్నాయి. "గ్రేట్ అమెరికా" స్థానంలో "హేట్ అమెరికా" అనే నినాదాలు మారుతున్న తీరు, ప్రపంచం ట్రంప్ నేతృత్వాన్ని ఎలా చూసుకుంటుందో తెలియజేస్తుంది. ట్రంప్ తన వ్యాఖ్యలతో ఇతర దేశాల ప్రజలను, సంస్కృతులను అవమానించడం వెనుకాడలేదు. 2025లో జరిగిన ఓ ప్రసంగంలో ఆయన ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాలను "షిట్హోల్ దేశాలు" అని వ్యవహరించడం తీవ్ర వ్యతిరేకత రేపింది. మెక్సికన్లను "అపరాధులు, అత్యాచారాలు చేసే వ్యక్తులు" అని అవమానించిన ట్రంప్ వ్యాఖ్యలు కూడా అంతర్జాతీయంగా విమర్శలకు గురయ్యాయి. భారత్ కూడా ట్రంప్ ద్వేషపూరిత ధోరణికి బలైంది. ప్రధాని మోదీ పలు మార్లు ట్రంప్ను "భారత మిత్రుడు"గా ప్రస్తావించినా, ట్రంప్ మాత్రం భారతదేశాన్ని "టారిఫ్ కింగ్"గా కించపరుస్తూ, అమెరికాను లాభాపేక్షగా వాడుకుంటోందని ఆరోపించారు. "టైమ్స్ ఆఫ్ ఇండియా", NDTV వంటి భారతీయ మీడియా సంస్థలు ట్రంప్ను దేశ ప్రతిష్ఠను దిగజారుస్తున్నాడని తప్పుబట్టాయి.

అమెరికా అంతర్గతంగా ట్రంప్పై మిశ్రమ స్పందన ఉంది. ఆయన మద్దతుదారులు ఇప్పటికీ విశ్వాసంతో ఉన్నా, ప్రధాన మీడియా సంస్థలు మాత్రం తీవ్రమైన విమర్శలు చేస్తున్నాయి. "ది న్యూయార్క్ టైమ్స్", "ది వాషింగ్టన్ పోస్ట్" పత్రికలు ట్రంప్ పాలన అమెరికా అంతర్జాతీయ ప్రభావాన్ని తగ్గిస్తోందని తేల్చి చెప్పాయి.

ఉక్రెయిన్ విషయంలో ట్రంప్ వైఖరి మరింత వివాదాస్పదంగా మారింది. ఉక్రెయిన్కు తగిన సైనిక సహాయం అందించకపోవడం, రష్యా అధ్యక్షుడు పుతిన్ను పొగడటం, ట్రంప్పై తీవ్ర విమర్శలకు దారి తీశాయి. ఉక్రెయిన్ పత్రికలు ట్రంప్ను దేశ సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నాడని ఆక్షేపించాయి.

ట్రంప్ విధానాల వల్ల ప్రపంచవ్యాప్తంగా అమెరికా ప్రతిష్ఠ దెబ్బతింటోంది. మిత్రదేశాలతో సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. అంతర్జాతీయ మీడియా ట్రంప్పై పెరుగుతున్న వ్యతిరేకతను ప్రతిబింబిస్తోంది. అమెరికా తన భద్రతా, వాణిజ్య సంబంధాలను తిరిగి బలపర్చుకుంటుందా? లేక ట్రంప్ పాలన మరింత విద్వేషాన్ని, వివాదాన్ని మిగిల్చి వెళ్లిపోతుందా? అనేదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

# కనీస వేతనం ఇవ్వరు, రేటింగ్ కావాలా?.




ఓలా ఎలక్ట్రిక్ సేవలపై పోస్టు చేసి నెట్టింట వైరల్గా మారిన స్టాండప్ కమెడియన్ కునాల్ క్రమ్రా మరోసారి వార్తల్లో నిలిచారు. ఈ సారి ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్ఫామ్ జొమాటో పై ఆయన విరుచుకుపడ్డారు. తమ డెలివరీ పార్ట్నర్లకు రేటింగ్ ఇవ్వాలంటూ సోషల్మీడియాలో జొమాటో పెట్టిన పోస్ట్పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగుల శ్రమను గుర్తించి సరైన వేతనం అందిచట్లేదన్నారు.
"కొందరు కస్టమర్లు డెలివరీ పార్ట్నర్లకు రేటింగ్ ఇవ్వడం లేదు. దీంతో తమ శ్రమకు గుర్తింపు దక్కడం లేదని చాలా మంది బాధపడుతున్నారు" అంటూ 'ఎక్స్' వేదికగా జొమాటో పోస్ట్ చేసింది. దీనిపై క్రమ్రా స్పందించారు. ఉద్యోగుల కనీస వేతనం, వారి భద్రత గురించి ఏమాత్రం పట్టించుకోని కొందరు రేటింగ్ అడుగుతున్నారంటూ అర్థం వచ్చేలా పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్గా మారింది.
అయితే కునాల్ క్రమ్రా జొమాటోపై విమర్శలు గుప్పించడం ఇదే తొలిసారి కాదు. 2024 జూన్లో జొమాటో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నప్పుడు సైతం ఇలాగే పోస్టులతో విరుచుకుపడ్డారు. "గత 3 నెలల్లో డెలివరీ ఏజెంట్ల సగటు ఆదాయం, పని గంటలు, డెలివరీ భాగస్వాముల సంఖ్య ఎంత ఉందో ప్రకటించగలరా? చేయలేరు. కానీ ఒక్క రోజులో ఎన్ని బిర్యానీ ఆర్డర్లు వచ్చాయో మాత్రం చెప్తారు" అని అన్నారు.

## అపోలో హాస్పిటల్స్ ఆస్పైర్ 2025



హైదరాబాద్ : విజయవంతంగా ఆస్పైర్ 2025 ను అపోలో హాస్పిటల్స్ నిర్వహించింది. హైదరాబాద్లోని హైటెక్ సిటీలో ఉన్న హోటల్ అవాసా హోటల్లో ఈ కార్యక్రమం జరిగింది. భారతదేశంలో దాదాపు 4-8 లక్షల మందిని ప్రభావితం చేస్తోందని అంచనా వేస్తోన్న ఇంటర్స్టీషియల్ లంగ్ డిసీజ్పై ఈ కార్యక్రమం దృష్టి పెట్టింది, పెరుగుతున్న వాయు కాలుష్యం, వృత్తిపరమైన ప్రమాదాలు మరియు ఆలస్యంగా రోగ నిర్ధారణ చేయడం వల్ల ఈ సమస్య వేగంగా పెరుగుతోంది.బ్రోంకోస్కోపిక్ సాంకేతికతలు, హై-రిజల్యూషన్ ఇమేజింగ్ మరియు ఐఎల్డి గుర్తింపును మెరుగుపరుస్తున్న బయోమార్కర్-ఆధారిత డయాగ్నస్టిక్స్ లో పురోగతిని చర్చించడానికి పల్మనాలజిస్టులు, రుమటాలజిస్టులు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులను ఆస్పైర్ 2025 ఒకచోట చేర్చింది. భారతదేశంలో ఐఎల్డి నిర్వహణను రూపొందిస్తున్న యాంటీఫైబ్రోటిక్ ఔషదాలు మరియు బయోలాజిక్స్తో సహా కొత్త ఔషధ సంబంధమైన చికిత్సలను కూడా నిపుణులు పరిశీలించారు.ఎస్పైర్ 2025లో ప్రముఖ అంతర్జాతీయ , జాతీయ వైద్య నిపుణులు పాల్గొన్నారు. వీరిలో వాషింగ్టన్ విశ్వవిద్యాలయం , వాషింగ్టన్ మెడికల్ సెంటర్లోని సెంటర్ ఫర్ ఇంటర్స్టీషియల్, లంగ్ డిసీజెస్ (ఐఎల్డి ) డైరెక్టర్ %ల% కో-డైరెక్టర్ - స్క్లెరోడెర్మా క్లినిక్, డాక్టర్ గణేష్ రఘు , సిన్సినాటి విశ్వవిద్యాలయంలోని ఇంటర్స్టీషియల్, లంగ్ డిసీజ్ ప్రోగ్రామ్లోని మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ నిశాంత్ గుప్తా, యుఎస్ఏ లోని హ్యూస్టన్, టెక్సాస్ లోని బేలర్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్లో పల్మనాలజీ సమస్యల కోసం ఎండోడ్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పలత గుంటుపల్లి , చెన్నై కు చెందిన డాక్టర్ నరసింహన్ ఆర్, న్యూఢిల్లీ కి చెందిన డాక్టర్ దీపక్ తల్వార్, చెన్నై కు చెందిన డాక్టర్ టి సుందర్, ముంబై కు చెందిన డాక్టర్ అమిత నేనే, హైదరాబాద్ కు చెందిన డాక్టర్ బి.కె.ఎస్. శాస్త్రి, డాక్టర్ ఎ.జి.కె.గోఖలే, కొచ్చి కు చెందిన డాక్టర్ పద్మనాభ, షెనాయ్ ఉన్నారు.
డాక్టర్ సౌమ్య పరిమి, డాక్టర్ విజయ్ కుమార్ చెన్నంశెట్టి, డాక్టర్ సాయి ప్రవీణ్ హరనాథ్, డాక్టర్ శ్రీకర్ దరిశెట్టి, డాక్టర్ బట్టు చైతన్య, డాక్టర్ చంద్రకాంత్ తార్కే, డాక్టర్ ప్రద్యుత్ వార్షే లతో కూడిన నిర్వాహక బృందం ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఏఐ - ఆధారిత రోగ నిర్ధారణ , కణజాల సేకరణ కోసం క్రయోబయోప్సీ, పల్మనరీ రీహాబిలిటేషన్ , ఊపిరితిత్తుల మార్పిడి మరియు ఐఎల్డి రోగులకు రిమోట్ పర్యవేక్షణ గురించి చర్చించారు. ఈ సింపోజియం యొక్క ప్రాముఖ్యత గురించి అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత సీఈఓ వి తేజస్వి రావు మాట్లాడుతూ శ్వాసకోశ సంరక్షణలో అత్యాధునిక సాంకేతికతను వినియోగించటంలో అపోలో యొక్క నిబద్ధతను వెల్లడించారు. ఆయనే మాట్లాడుతూ "ఏఐ - ఆధారిత ఇమేజింగ్ మరియు బయోమార్కర్-ఆధారిత డయాగ్నస్టిక్స్ %ఖాణ% నిర్ధారణను మారుస్తున్నాయి, ముందుగా సమస్యను గుర్తించటం మరియు మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణలను సాధ్యం చేస్తున్నాయి. అపోలో వద్ద , రోగి ఫలితాలను మెరుగుపరచడానికి మరియు భారతదేశం అంతటా ప్రత్యేకమైన ఐఎల్డి సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి మేము సాంకేతికతను ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉన్నాము.ఐఎల్డి ఖచ్చితమైన నిర్ధారణకు క్లినికల్ అసెస్మెంట్, సహాయక రేడియోలాజికల్ పరిశోధనలు మరియు కణజాల సేకరణ కోసం క్రయోబయోప్సీ వంటి అధునాతన బ్రోంకోస్కోపిక్ పద్ధతుల ఏకీకరణ అవసరం. నిర్దిష్ట %ఖాణ% లక్షణాలను గుర్తించడంలో, తగిన చికిత్స ప్రణాళికలను రూపొందించడంలో ఈ సాధనాలు కీలకం" అని అన్నారు.

## రూ.90 వేలు దాటిన బంగారం ధర.



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..

**బంగారం గురించి..** బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది. నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది.కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది.

# ఎన్ఏసిఎల్ ఇండస్ట్రీస్లో కోరమాండల్ కు వాటాలు

భారతదేశంలోని అగ్రి-సొల్యూషన్స్ ప్రొవైడర్లలో ఒకటైన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎన్ఏసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ )లో మెజారిటీ వాటాను పొందేందుకు నిశ్చయాత్మక ఒప్పందాలపై సంతకాలు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ బహుళజాతి వ్యవసాయ రసాయన కంపెనీలతో కాంట్రాక్ట్ తయారీ కార్యకలాపాలలో ఉనికిని కలిగి న ఎన్ఏసిఎల్ . ప్రస్తుత ప్రమోటర్ %ఖు=% ప్రొడక్ట్స్ లిమిటెడ్ నుండి ఒక్కో షేరుకు రూ. 76.7/- ధరతో రూ. 820 కోట్ల పరిశీలన కోసం కోరమాండల్ %చీూజూ% పరిశ్రమలలో 53% వాటాను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంది. సెబీ టేకోవర్ రెగ్యులేషన్స్ ప్రకారం కంపెనీ ఈక్విటీ షేర్ క్యాపిటల్లో 26% వరకు పొందేందుకు ప్రజలకు ఓపెన్ ఆఫర్ ఇవ్వాలని కోరమాండల్ ప్రతిపాదించింది. ప్రతిపాదిత లావాదేవీ రెగ్యులేటరీ ఆమోదాలకు లోబడి ఉంటుంది మరియు రాబోయే కొద్ది నెలల్లో పూర్తి అయ్యే అవకాశం ఉంది.
ప్రతిపాదిత కొనుగోలు, దేశీయ ఫార్ములేషన్ వ్యాపారంలో విస్తృత శ్రేణి సాంకేతికతలు మరియు పాన్ ఇండియా ఉనికిని కలిగి ఉన్న భారతీయ పంట సంరక్షణ పరిశ్రమలో ప్రముఖ ఆటగాళ్లలో ఒకటిగా కోరమాండల్ను ఉంచుతుంది. ఇది కోరమాండల్ స్థాయిని విస్తరించడంలో, కాంట్రాక్ట్ తయారీ వ్యాపారంలోకి ప్రవేశించడాన్ని వేగవంతం చేయడంలో, కొత్త ఉత్పత్తి వాణిజ్యీకరణను వేగంగా ట్రాక్ చేయడం మరియు దాని ఉత్పత్తి పోర్ట్ఫోలియోను విస్తరించడంలో కూడా సహాయపడుతుందిలావాదేవీని ప్రతిబింబిస్తూ, కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అరుణ్ అలగప్పన్ మంట్లాడుతూ సముపార్జన మాత్రమే కాదు మా స్థాయిని విస్తరింపజేస్తుంది, అయితే క్లిష్టమైన కస్టమర్ విభాగాల్లోకి ప్రవేశించడానికి మరియు వ్యూహాత్మక సిడిఎం సంబంధాలను సురక్షితమైనదిగా చేయడానికి కూడా



మాకు వీలు కల్పిస్తుంది. అని అన్నారు.
కోరమాండల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ శంకరసుబ్రమణియన్ మాట్లాడుతూ "ఈ కొనుగోలు దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లలో పంటల సంరక్షణ వ్యాపారంలో కోరమాండల్ ఉనికిని బలోపేతం చేస్తుంది. కోరమాండల్ తన నిర్వహణ నైపుణ్యం, క్రెడిట్ యాక్సెస్, సోర్సింగ్ సామర్థ్యాలు మరియు అంతర్జాతీయ మార్కెట్లలో వైవిధ్యభరితమైన ఉనికిని ఉపయోగించి తక్కువ వ్యవధిలో ఎన్ఏసిఎల్ కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది మరియు వాటాదారులకు విలువను సృష్టిస్తుంది ఏటిఈఎస్ తద్వారా దేశీయంగా మా ఉత్పత్తి సమర్పణలను పెంచుతుంది మరియు ప్రపంచ మార్కెట్లు అని అన్నారు.

## టివిఎస్ పెట్రోనాస్ లూబ్రికెంట్స్ భాగస్వామ్యం

బెంగళూరు : - టూ మరియు త్రీ-వీలర్ సెగ్మెంట్లో ప్రముఖ గ్లోబల్ ఆటోమేకర్ టివిఎస్ మోటార్ కంపెనీ - భారతీయ మోటార్స్పోర్ట్ ల్యాండ్స్కేప్ను ఎలివేట్ చేయడాని పెట్రోనాస్ లూబ్రికెంట్స్తో తన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ విస్తరించిన కూటమి కింద, పెట్రోనాస్ లూబ్రికెంట్స్ భారత జాతీయ సూపర్క్రాస్ ఛాంపియన్షిప్ ఇండియన్ నేషనల్ ర్యాలీ ఛాంపియన్షిప్ , మరియు ఇండియన్ నేషనల్ మోటార్సైకిల్ రేసింగ్ ఛాంపియన్షిప్ లలో జట్టు భాగస్వామ్యానికి మద్దతునిస్తూ రాబోయే మూడు సంవత్సరాల పాటు టివిఎస్ రేసింగ్ - దేశంలోని మొట్టమొదటి ఫ్యాక్టరీ రేసింగ్ జట్టు - టైటిల్ స్పాన్సర్గా కొనసాగుతుంది. ఈ భాగస్వామ్యం దేశంలోని అధిక-పనితీరు గల లూబ్రికెంట్ల మార్కెట్లో పిఎల్ఐ స్థానాన్ని బలోపేతం చేస్తూ భారతదేశంలో మోటార్స్పోర్ట్ను ప్రోత్సహించడంలో రెండు కంపెనీల భాగస్వామ్య నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. భాగస్వామ్యం గురించి టివిఎస్ మోటార్ కంపెనీ ప్రీమియం హెడ్ బిజినెస్ విమల్ సుంబ్లీ మాట్లాడుతూ, "%ఒూ% రేసింగ్ భారతదేశంలో మోటార్స్పోర్ట్లో అగ్రగామిగా ఉంది మరియు అనేక రకాల రేసింగ్లలో స్థిరంగా 80% కంటే ఎక్కువ విన్ రేటును పొందింది. ఈ రేసింగ్ వంశం మా అపాచీ సిరీస్ను నేరుగా ప్రభావితం చేస్తుంది, రేసు-ఉత్పన్నమైన పనితీరును మరియు సాంకేతికతను మా కస్టమర్లకు అందజేస్తుంది. నాలుగు దశాబ్దాలుగా, టివిఎస్ రేసింగ్ భారతదేశంలో




మోటార్స్పోర్ట్ను ప్రజాస్వామ్యీకరించడంలో మరియు టివిఎస్ వన్ మేక్ ఛాంపియన్షిప్ వంటి దాని కార్యక్రమాలతో ప్రపంచ స్థాయి ప్రతిభను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. పిఎల్ఐ తో మా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం పనితీరు మరియు ఆవిష్కరణల సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి మా భాగస్వామ్య నిబద్ధతను నొక్కి చెబుతుంది. ప్రీమియర్ రేసింగ్ ఈవెంట్లలో వారి అత్యాధునిక సాంకేతికత మరియు అనుభవం క్రీడ పట్ల మా దృష్టిని సంపూర్ణంగా అభినందిస్తుంది. ఫ్లూయిడ్ టెక్నాలజీలో పిఎల్ఐ నైపుణ్యం, మా రేసింగ్ హెరిటేజ్తో కలిపి, భారతదేశంలో ద్విచక్ర వాహన రేసింగ్ యొక్క భవిష్యత్తును ఆకృతి చేయడంలో కొనసాగుతుందన్నారు.
పెట్రోనాస్ లూబ్రికెంట్స్ ఇండియా (ప్రైవేట్) లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బిను చాందీ మాట్లాడుతూ, "టీవీఎస్ రేసింగ్తో మా సహకారం అధిక-పనితీరు గల లూబ్రికెంట్లు మరియు మోటార్స్పోర్ట్ ఎక్సలెన్స్ మధ్య సమన్వయాన్ని ప్రదర్శించడంలో కీలకపాత్ర పోషించింది. ఈ భాగస్వామ్యం భారతదేశం డైనమిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో మా ఉనికిని బలోపేతం చేయడమే కాకుండా దేశంలోని మా విస్తృత శక్తి ఆశయాలకు అనుగుణంగా ఉంటుందన్నారు.

## మై 24 అప్డేట్ కుషాక్, స్లావియా 5-స్టార్ సేఫ్

abhibus
HAR SAFAR MEIN APPKA HUMSAFAR

హైదరాబాద్ ప్రముఖ బస్సు టికెటింగ్ ప్లాట్ఫామ్ అయిన అభిబస్ (ఐజిగో యొక్క బస్సు వ్యాపారం), బస్సు ప్రయాణికుల భద్రతను మెరుగు పరచడానికి తెలంగాణ పోలీసుల భద్రతా కార్యక్రమం అయిన టి-సేఫ్తో వ్యూహాత్మక భాగస్వామ్యం చేసుకుంది . మరింత సురక్షితమైన , నమ్మదగిన ప్రయాణ పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, ముఖ్యంగా మహిళా ప్రయాణికులకు భద్రతా చర్యలను మెరుగుపరచడం ఈ భాగస్వామ్యం లక్ష్యం.
ఈ భాగస్వామ్యం ద్వారా, అభిబస్ టి-సేఫ్ యొక్క రియల్-టైమ్ అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను దాని ప్లాట్ఫామ్లో అనుసంధానించింది, ప్రయాణికులు ఆపదలో ఉన్నప్పుడు తక్షణమే పోలీసులను అప్రమత్తం చేయడానికి ఇది వీలు కల్పిస్తుంది. ఈ సౌకర్యవంతమైన అనుసంధానం ప్రయాణీకులను అభిబస్ యాప్ ద్వారా నేరుగా ఎస్ఓఎస్ హెచ్చరికను ట్రిగ్గర్ చేయడానికి అనుమతిస్తుంది, త్వరిత పోలీసు జోక్యం కోసం %ు%-సేఫ్ బృందానికి తక్షణ నోటిఫికేషన్ను అందిస్తుంది. అభిబస్ , ప్రయాణ సమయంలో ప్రయాణీకులతో వాట్సాప్ ద్వారా %ూూా% లింక్ను కూడా పంచుకుంటుంది. %ూూా% ఫీచర్ బస్సు ప్రయాణానికి నాలుగు గంటల ముందు నుండి, ప్రయాణం అంతటా మరియు డీబోర్డింగ్ తర్వాత నాలుగు గంటల వరకు చురుకుగా పనిచేస్తుంది. తెలంగాణలో ప్రయాణించే ప్రయాణీకులకు నిరంతర భద్రతా మద్దతును నిర్ధారిస్తుంది. ఈ అనుసంధానం తెలంగాణ పోలీసులకు ప్రయాణీకుల స్థానాలను నిజ సమయంలో పర్యవేక్షించడంలో సహాయపడుతుంది . రూట్ మార్పులు , ఊహించని స్టాప్లు లేదా డిస్టర్బ్ అలర్ట్లకు త్వరిత చట్ట అమలు ప్రతిస్పందనను అనుమతిస్తుంది.
దీనిపై అభిబస్ సిఓఓ రోహిత్ శర్మ మాట్లాడుతూ, "ప్రయాణీకుల భద్రత మా అత్యున్నత ప్రాధాన్యత. టి -సేఫ్తో మా భాగస్వామ్యం సురక్షితమైన ప్రయాణ అనుభవానికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. మా ప్లాట్ఫామ్లో ఎక్కువ మంది మహిళా ప్రయాణికులు బుక్ చేసుకోవడంతో, బలమైన భద్రతా చర్యల అవసరాన్ని మేము గుర్తించాము. టి -సేఫ్ అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను మరియు పింక్ సీట్ ఫీచర్ వంటి మా ప్రస్తుత కార్యక్రమాలను మిళితం చేయటం ద్వారా, మేము సురక్షితమైన, మరింత సమగ్రమైన ప్రయాణ వాతావరణాన్ని నిర్మిస్తున్నాము. ప్రతి ప్రయాణాన్ని ఆందోళన లేకుండా చేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే దిశగా ఈ భాగస్వామ్యం సరైన దిశలో వేసిన ముందడుగు "అని అన్నారు

# ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త ప్లాన్స్ ఆవిష్కరణ

SBI Life
INSURANCE
With Us, You're Sure

భారతదేశపు అత్యంత విశ్వసనీయ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ దిగ్గజాల్లో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, 'ఎస్బీఐ లైఫ్ %-% స్మార్ట్ ఫ్యూచర్ స్టార్' మరియు 'ఎస్బీఐ లైఫ్ %-% స్మార్ట్ ప్లాటినా యంగ్ అచీవర్' అనే రెండు కొత్త చైల్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లను ప్రవేశపెట్టింది. ఖచ్చితమైన ఆర్థిక రక్షణతో పిల్లల భవిష్యత్తు ఆకాంక్షలకు భద్రత కల్పించడంలో తల్లిదండ్రులకు సాధికారతనిచ్చేలా ఈ ప్లాన్లు తీర్చిదిద్దబడ్డాయి. మారుతున్న కెరియర్పరమైన ఆకాంక్షలతో పెరిగిపోతున్న విద్య వ్యయాల భారం, పెరుగుతున్న జీవన విధాన వ్యయాలు తల్లిదండ్రులకు ఆందోళనకరంగా పరిణమిస్తున్నాయి. సామాజిక-ఆర్థిక సవాళ్లు ఎలా ఉన్నా తమ పిల్లలకు మెరుగైన జీవితాన్ని అందించాలన్న తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా, తమ పిల్లల కోసం సమగ్రమైన ఆర్థిక రక్షణ కవచాన్ని నిర్మించడంలో వారికి సాధికారత కల్పించేందుకు ఉపయోగపడే సాధన సంపత్తిని ఈ ఎస్బీఐ లైఫ్ చైల్డ్ ప్రోడక్టులు అందిస్తాయి.
"సామాజిక-ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా తమ పిల్లలకు జీవితంలో అత్యుత్తమ అవకాశాలను కల్పించాలని ప్రతి తల్లిదండ్రులు ఆకాంక్షిస్తారు. కానీ కొన్నిసార్లు ఆర్థిక పరిమితులు సవాలుగా మారతాయి. ఈ సవాళ్లను అర్థం చేసుకున్న ఎస్బీఐ లైఫ్, తల్లిదండ్రులకు సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉంది. దానికి అనుగుణంగానే పిల్లలు రాజీపడకుండా, తమ కలలను ధీమాగా సాకారం చేసుకునేందుకు తోడ్పడేలా ఇటు భద్రత అటు ఆర్థిక వృద్ధి ప్రయోజనాలను అందించే విధంగా 'ఎస్బీఐ లైఫ్ %-% స్మార్ట్ ఫ్యూచర్ స్టార్' మరియు 'ఎస్బీఐ లైఫ్ %-% స్మార్ట్ ప్లాటినా యంగ్ అచీవర్' అనే చైల్డ్ ఇన్సూరెన్స్ సొల్యూషన్స్ పటిష్టంగా తీర్చిదిద్దబడ్డాయి" అని ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ ఎం. ఆనంద్ తెలిపారు. "జీవితాలకు భద్రత చేకూర్చేందుకు కట్టుబడి ఉన్న సంస్థగా మేము, కుటుంబాల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండటమే కాకుండా, రక్షణతో పాటు ఆర్థికంగా నిధిని నిర్మించుకునే అవకాశాన్ని కూడా మేళవించే సొల్యూషన్స్ను రూపొందిస్తున్నాం. రాబోయే తరాలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా, వారు తమ కలలను సాకారం చేసుకునేందుకు ముందుకు సాగేలా, జీవితంలోని ప్రతి దశలోనూ విజయం

## రూ. 2 లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన దేశంలో అద్భుత స్పందనను పొందుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్టాప్ సోలార్ ప్రాజెక్ట్ గా పేరొందిన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 10 లక్షల ఇళ్లకు సౌరశక్తిని అందించగా, వచ్చే నెలల్లో ఈ సంఖ్యను 20 లక్షల ఇళ్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే మూడు సంవత్సరాల్లో అంటే మార్చి 2027 నాటికి కోటి ఇళ్లలో సౌరశక్తిని అందించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

**పూచీకత్తు లేకుండా రుణాలు**

ఈ క్రమంలో ఈ స్కీం కింద సబ్సిడీతో పాటు పూచీకత్తు లేకుండా రుణాలను అందించనుంది. దీంతో సామాన్య ప్రజలు సైతం తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ను అమర్చుకోవడానికి తక్కువ ఖర్చుతో అవకాశం లభిస్తోంది. పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించడంతో పాటు, విద్యుత్ వినియోగ ఖర్చును తగ్గించే లక్ష్యంతో కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

**ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన**

ఈ పథకం కింద భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోని అర్హులైన కుటుంబాలకు రూఫ్టాప్ సోలార్ ప్యానెల్స్ను అమర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మద్దతును అందిస్తోంది. ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ అమర్చడం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడమే కాకుండా, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్ను స్థానిక గ్రిడ్కు విక్రయించి ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుంది.

**ఈ పథకం ప్రయోజనాలు**

-మౌలిక సదుపాయాల కల్పనలో మెరుగుదల.
-ఖర్చు తక్కువగా ఉండటంతో సామాన్యులకు అందుబాటులోకి రూఫ్టాప్ సోలార్ ప్యానెల్స్.
-పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి
-విద్యుత్ బిల్లులో గణనీయమైన తగ్గింపు
-అదనంగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆదాయం

**ప్రధాన పథకం ప్రయోజనాలు**

-రూ. 78,000 వరకు సబ్సిడీ - సోలార్ ప్యానెల్ వ్యవస్థను అమర్చడానికి కేంద్రం 40% వరకు సబ్సిడీ అందిస్తోంది.
-పూచీకత్తు లేకుండా రుణం - రూ. 2 లక్షల వరకు ఆదాయ పత్రాలు లేకుండా రుణ సౌకర్యం.
-తక్కువ వడ్డీ రేటు - కేవలం 6.75% వడ్డీ రేటుతో రుణ సౌకర్యం.
-ఖర్చులో 90% వరకు ఫైనాన్స్ - మొత్తం ఖర్చులో 90% వరకు రుణం పొందే అవకాశం.
-అధిక ఉత్పత్తి సామర్థ్యం - అధిక సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానెల్స్తో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది.

**అర్హతలు**

-కుటుంబ సభ్యులు తప్పనిసరిగా భారతీయ పౌరులు కావాలి.
-ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి.
-ఇంటికి అనుకూలమైన పైకప్పు ఉండాలి.
-గతంలో మరే ఇతర సబ్సిడీ పొందకపోవాలి

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

-ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన అధికారిక వెబ్సైట్ - https://pmsuryaghar.gov.in ను సందర్శించండి.
-వినియోగదారుల విభాగంలో "ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి" పై క్లిక్ చేయండి.
-మీ మొబైల్ నంబర్, పేరు, రాష్ట్రం, ఇతర వివరాలను నమోదు చేయండి.
-మీ ఇమెయిల్ను ధృవీకరించి ప్రొఫైల్ను సేవ్ చేయండి.
-విక్రేత ఎంపికలో "అవును లేదా కాదు" అని ఎంచుకోండి.
-సోలార్ రూఫ్టాప్ కోసం దరఖాస్తు చేయండి" పై క్లిక్ చేసి రాష్ట్రం, జిల్లా డిస్కామ్, ఇతర వివరాలను నమోదు చేయండి.
-ఆమోదం పొందిన తర్వాత విక్రేతను ఎంచుకుని, బ్యాంక్ వివరాలను నమోదు చేసి సబ్సిడీ పొందండి.

**ప్రధాన పథకంపై ప్రభుత్వ లక్ష్యాలు**

-వచ్చే ఆరు నెలల్లో 20 లక్షల ఇళ్లలో సోలార్ ప్యానెల్స్ అమర్చే లక్ష్యం.
-2027 మార్చి నాటికి దేశ వ్యాప్తంగా కోటి ఇళ్లలో సోలార్ విద్యుత్ అందించే ప్రణాళిక.
-సోలార్ విద్యుత్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలను తీర్చే దిశగా ప్రభుత్వ ప్రణాళిక.
-కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు

# విద్యా రుణాలపై బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లు

ఉన్నత విద్యకై పెరుగుతున్న ఫీజుల భారాన్ని సొంతంగా భరించడం అనేది సామాన్య/మధ్యతరగతి కుటుంబాలకు శక్తికి మించిన పనే అని చెప్పాలి. అందుచేత ప్రస్తుత కాలంలో చాలా మంది ఈ విద్యా ఖర్చుల నిమిత్తం బ్యాంకు రుణాలను ఆశ్రయిస్తున్నారు. విద్యా రుణాలు ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలలో చదువుకుని వారి లక్ష్యాలను చేరుకోవాలనుకునే అనేక మంది విద్యార్థులకు మార్గాన్ని చూపుతున్నాయి. ఏటా విద్యా ద్రవ్యోల్బణం కూడా 10-12% పైనే ఉంటోంది. విద్యా రుణం అందజేసేటప్పుడు మీరు చేరే కళాశాల/కోర్సు వివరాలు, విద్యకు అయ్యే మొత్తం ఖర్చులు, అకాడమిక్ రెకార్డ్స్, కుటుంబ ఆదాయం, ఆస్తులు మొదలైన వాటినన్నింటిని బ్యాంకులు చెక్ చేస్తాయి. అంతేకాకుండా గతంలో చేసిన చెల్లింపుల హిస్టరీనీ కూడా చూస్తాయి. అర్హత ఉన్న రుణగ్రహీతలకు కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు విద్యా రుణాలపై సరసమైన వడ్డీ రేట్లను అందిస్తున్నాయి.

# అగ్ర ఫీచర్లుతో పోకో ఎం7 5 జి స్మార్ట్ ధర తో అందుబాటులోకి

హైదరాబాద్ ,: పవర్, స్టైల్ మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న 5జి ని అందించే స్మార్ట్ఫోన్అన్నీ మీ బడ్జెట్కు సరిపోయే ధరకే! భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వినియోగదారు టెక్ బ్రాండ్ పోకో , యువ సాధకులు, విద్యార్థులు మరియు తక్కువ ధరకు ఎక్కువ కోరుకునే రోజువారీ వినియోగదారుల కోసం రూపొందించబడిన ఫీచర్-ప్యాక్డ్ పరికరంపోకో ఎం7 5 జి మొదటి అమ్మకాన్ని ప్రకటించింది. కేవలం ₹9,999కి ఫ్లిప్కార్ట్లో ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న పోకో ఎం7 5 జి అనేది పెద్ద డిస్ప్లే, సున్నితమైన పనితీరు మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న 5%+%తో శక్తివంతమైన స్మార్ట్ఫోన్ కోసం చూస్తున్న ఎవరికైనా సరైన అప్గ్రేడ్అర్థవంతమైన ధరకే.

**పరిమిత సమయం మొదటి అమ్మకపు ఆఫర్లు!**

భారతదేశం అంతటా వినియోగదారులకు పోకో ఎం7 5 జి ఎందుకు స్మార్ట్ ఎంపిక? ఉత్తమ అప్గ్రేడ్: 4జి నుండి మారినా లేదా బేసిక్ స్మార్ట్ఫోన్ నుండి అప్గ్రేడ్ చేసినా,పోకో ఎం7 5 జి మీకు బడ్జెట్ ధరకు ఫ్లాగ్షిప్ లాంటి శక్తిని అందిస్తుంది. సినిమాలు %ల% రీల్స్ కోసం అతిపెద్ద డిస్ప్లే: సెగ్మెంట్లోని అతిపెద్ద 6.88" స్క్రీన్ స్మార్ట్ టీవీలో లాగా వినోదాన్ని ఆస్వాదించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.
ప్రతి పండుగ %ల% క్షణాన్ని సంగ్రహించండి: 50 ఎంపి సోనీ సెన్సార్ తక్కువ కాంతిలో కూడా పదునైన మరియు వివరణాత్మక ఫోటోలను నిర్ధారిస్తుంది. నాన్-స్టాప్ హస్టిల్ కోసం రోజంతా బ్యాటరీ: 5160 మెగా హెడ్జస్ బ్యాటరీ ం 33 వాట్స్ ఛార్జర్ (ఇన్-బాక్స్) మిమ్మల్ని రోజంతా కనెక్ట్ అయ్యేలా చేస్తుంది. 5 జి వేగం, సరసమైన ధర: ఇకపై నెమ్మదిగా నెట్వర్కు లేవు! భవిష్యత్తును అనుభవించడానికి సిద్ధంగా ఉన్న వినియోగదారులకు పోకో ఎం7 5 జి అత్యంత వేగవంతమైన కనెక్టివిటీని తెస్తుంది.




## ఐక్యంగా ఉంటే దేశాన్ని ఏ శక్తీ ఆపలేదు.. యోగి హోలీ సందేశం

గోరఖ్‌పూర్: దేశ ప్రజలంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఐక్యంగా ఉంటే ప్రపంచంలోని ఏ శక్తి కూడా మన దేశం అభివృద్ధి చెందకుండా ఆపలేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పిలుపునిచ్చారు. యూపీలోని గోరఖ్‌పూర్‌లో ప్రజల మధ్య హోలీ పండుగను ఆయన ఎంతో ఉత్సాహంగా జరుపుకొన్నారు. గోరఖ్‌నాథ్ ఆలయ సముదాయంలోని హోలికా దహన్ స్థలంలో పూజ, హారతి నిర్వహించిన అనంతరం హోలీ వేడుకలను ఆయన ప్రారంభించారు.
జాతీయ సమైక్యత అవసరాన్ని ఈ సందర్భంగా యోగి ప్రస్తావిస్తూ, వందలాది సంవత్సరాలు మన దేశం బానిసత్వంలో మగ్గిందని, దేశంపై దండెత్తి వచ్చిన ముష్కరులు మన విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నం చేశారని అన్నారు. హోలి, దీపావళి, మహాకుంభ్ వంటి ఈవెంట్లను అడ్డుకునేందుకు ప్రయత్నించిన శక్తులను కూడా మనం చూశామని, అయినప్పటికీ ఏ ఒక్కరూ మన సంప్రదాయాలను అడ్డుకోలేకపోయారని అన్నారు. పండుగల పరంపరం, సాంప్రయాదాలు కొనసాగుతూనే వస్తున్నాయని చెప్పారు.
సనాతన ధర్మం అనేది కులం, మతం, ప్రాంతం, తెగల వారిగా విడిపోయిందంటూ ప్రచారం చేసిన వాళ్లకు మహాకుంభ్ గట్టి సమాధానం ఇచ్చిందని యోగి ఆదిత్యనాథ్ గుర్తుచేశారు. ఈరోజు (హోలీ) సనాతన ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ, రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకొంటున్నారని, ఇదీ మనకున్న బలం అని ఆయన సామాజిక మాధ్యమంలో ఆయన 'ట్వీట్' చేశారు. ధర్మం ఎక్కడుంటే అక్కడ విజయం ఉంటుందని, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి మోదీ కంకణం కట్టుకున్నారని, అందరూ ఐక్యంగా ఉంటే ప్రపంచంలోని ఏ శక్తీ భారత్ అభివృద్ధిని అడ్డుకోలేదని ధీమా వ్యక్తం చేశారు. మన శక్తియుక్తులన్నీ దేశానికి అంకితం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యత ద్వారానే భారతదేశం సమైక్యంగా మనగలుగుతుందన్నదే హోలీ పండుగ మనకు ఇచ్చే సందేశం అని యోగి తెలిపారు.



# ముంబైలో వేవ్స్ 2025

● మే 1 నుండి నాలుగు రోజులు జరగనున్న సమ్మిట్ ● ప్రధాని మోడీకి సీఎం ఫడ్నవీస్ ఆహ్వానం ● "స్టీల్ సిటీ"గా గడ్చిరోలి అభివృద్ధి కి సహకరించాలని వినతి ● ఐఐటి తరహాలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీకి కేంద్రం హామీ ● మహారాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నిరంతర బాసటపై ఫడ్నవీస్ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ : మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమై గడ్చిరోలి మైనింగ్ హబ్, నాగ్‌పూర్ విమానాశ్రయం, స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ నిధులు వంటి పలు కీలక అంశాలపై చర్చించారు.
దేశంలో "స్టీల్ సిటీ"గా అభివృద్ధి చెందుతున్న గడ్చిరోలిలో ఉక్కు రంగంలో మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల మధ్య, గడ్చిరోలిని మైనింగ్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వ మద్దతును కోరారు.
నాగ్‌పూర్ విమానాశ్రయానికి సంబంధించిన కీలక విషయాలను కూడా ఆయన చర్చించారు మరియు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం సహాయాన్ని కోరారు, ప్రాజెక్ట్ సజావుగా అమలు అయ్యేలా చూసుకున్నారు. అదనంగా, 15వ ఆర్థిక సంఘం కింద స్థానిక స్వపరిపాలన సంస్థలకు నిధుల పంపిణీ కూడా చర్చనీయాంశంగా మారింది.
ఈ సమావేశంలో, ప్రపంచ ఆడియో, విజువల్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను నిర్వహించే అవకాశాన్ని మహారాష్ట్రకు కల్పించినందుకు ముఖ్యమంత్రి ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మిట్ మే 1 నుండి మే 4 వరకు ముంబైలో జరగనుంది.
ఈ సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 400 కోట్ల ఆర్థిక సహాయంతో, ఐఐటి తరహాలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ కూడా ముంబైలో స్థాపించబడుతుంది. ఇదిలా ఉండగా, భారతదేశ మీడియా మరియు వినోద పరిశ్రమను అంతర్జాతీయ స్థాయికి పెంచే లక్ష్యంతో జరిగిన ప్రపంచ ఆడియో-విజువల్ & వినోద సదస్సు - వేవ్స్ 2025 యొక్క మొదటి సెషన్ కు ముఖ్యమంత్రి గురువారం హాజరయ్యారు. "ముంబైలోని ఫిల్మ్ సిటీ, గోరేగావ్ లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ ఏర్పాటు చేయబడుతుందని, నగరాన్ని ప్రపంచ సృజనాత్మక కేంద్రంగా నిలబెట్టడానికి ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 400 కోట్లు ప్రతిజ్ఞ చేసింది" అని ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ప్రకటించారు.
ఈ ప్రాజెక్ట్ మహారాష్ట్రకే పరిమితం కాదు, భారతదేశ సృజనాత్మక సాంకేతిక రంగానికి ఒక మైలురాయిగా మారుతుంది. IICT కేవలం ఒక విద్యా సంస్థ మాత్రమే కాదు, సృజనాత్మక సాంకేతిక పరిశ్రమలో ఆవిష్కరణలకు నాయకత్వం వహించే ప్రముఖ కేంద్రంగా కూడా ఉంటుంది. ఇది ఈ రంగంలో భారతదేశాన్ని ప్రపంచ స్థాయికి తీసుకువెళుతుంది.
ఐఐటీ బాంబే లాగే, ఈ సంస్థ భారతదేశంలో సృజనాత్మక సాంకేతిక విద్య మరియు పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం గోరేగావ్ ఫిల్మ్ సిటీలో ఈ ప్రాజెక్టు కోసం భూమిని కేటాయించింది. "ముంబై ఇప్పటికే బాలీవుడ్ మరియు వినోద పరిశ్రమకు గుండెకాయ.
అయితే, ఈ కొత్త సంస్థ భారతదేశ సృజనాత్మక పరిశ్రమకు ప్రపంచ స్థాయి వేదికను అందిస్తుంది. దావోస్ ఆర్థిక రంగానికి కీలకమైనట్లే, ఈ సంస్థ సృజనాత్మక సాంకేతిక రంగానికి ప్రపంచ బ్రాండ్ను సృష్టిస్తుంది" అని ముఖ్యమంత్రి అన్నా
అతని ప్రకారం, వేవ్స్ 2025 సమ్మిట్ ప్రసారం, చలనచిత్రం, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ మీడియా, సంగీతం, ప్రకటనలు మరియు సోషల్ మీడియాలోని నిపుణులకు ఒక ప్రధాన వేదికగా ఉపయోగపడుతుంది. ప్రభుత్వ విడుదల ప్రకారం, మహారాష్ట్ర భారతదేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించింది, చలనచిత్రం, టెలివిజన్, డిజిటల్ కంటెంట్, యానిమేషన్ మరియు గేమింగ్‌లకు గణనీయంగా దోహదపడింది.
ముంబై దాదాసాహెబ్ ఫాల్కే చిత్రనగరి (ఫిల్మ్ సిటీ), ఫిల్మిస్తాన్ స్టూడియోస్, మెహబూబ్ స్టూడియోస్ మరియు ఫిల్మ్ & టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా వంటి ప్రతిష్టాత్మక సంస్థలకు ఆతిథ్యం ఇస్తుంది. 100 కి పైగా దేశాలు పాల్గొనే అవకాశం ఉన్నందున, వేవ్స్ 2025 భారతీయ మరియు అంతర్జాతీయ మీడియా ప్రతినిధులకు సహకరించడానికి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, విధానాలు మరియు పెట్టుబడి అవకాశాలను చర్చించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది.
2025 మే 1 నుండి మే 4 వరకు జరగనున్న ఈ సమావేశం మీడియా, టెక్నాలజీ మరియు సాంస్కృతిక రంగాలలో వృద్ధిని పెంచుతుంది, ప్రపంచ పరిశ్రమ నాయకులకు వినోద భవిష్యత్తును రూపొందించడానికి ఒక వేదికను అందిస్తుంది. ప్రపంచ మీడియా మరియు వినోద పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది, 2024 నాటికి \$2.96 ట్రిలియన్ల మార్కెట్ విలువ అంచనా వేయబడింది. భారతదేశ పరిశ్రమ 2029 నాటికి \$50 బిలియన్లకు చేరుకుంటుందని, అంతర్జాతీయంగా 60కి పైగా ఓటిటి ప్లాట్ ఫారమ్ లు విస్తరిస్తాయని ప్రభుత్వ విడుదల పేర్కొంది.
డిజిటల్ మీడియా మరియు వినోదంలో భారతదేశం కీలకమైన ప్రపంచంలో నెంబర్ వన్గా ఎదుగుతోందని, ఐఐసిటి మరియు 2025 వంటి కార్యక్రమాలు ఈ వృద్ధిని వేగవంతం చేస్తాయని ముఖ్యమంత్రి ఫడ్నవీస్ చెప్పారు.

## రూ.1000 కోట్ల లిక్కర్ స్కామ్

**స్టాలిన్ సర్కార్‌పై బీజేపీ సంచలన ఆరోపణ**



చెన్నై: ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (TASMAC) ద్వారా రూ.1000 కోట్ల లిక్కర్ కుంభకోణానికి పాల్పడిందని బీజేపీ సంచలన ఆరోపణ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన దాడుల్లో ఆర్థిక అవకతవకలు జరిగినట్టు వెల్లడైందని చెప్పింది. లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే త్రిభాషా విధానంపై స్టాలిన్ వదంతులు వ్యాప్తి చేస్తున్నారని విమర్శించింది. కాగా, ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని డీఎంకే కొట్టివేసింది.
తమిళనాడు ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారంనాడు 2025-26 బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ తరుణంలోనే బీజేపీ తాజా ఆరోపణలకు దిగింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి తంగం తెనరసు వివిధ సంక్షేమ పథకాలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉపాధి కల్పన, మౌలిక వసతుల అభివృద్ధికి కీలక కేటాయింపులు జరిపారు. ఈ సందర్భంగా ఈడీ దాడుల్లో ఆర్థిక అవకతవకలు, లిక్కర్ స్కామ్ వెలుగుచూసినట్టు అన్నాడీఎంకే సభ్యులు ఆరోపిస్తూ, ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సభనుంచి సభ్యులు వాకౌట్ చేశారు.
**బీజేపీ ఆరోపణ :** కాగా, TAAMAC, లిక్కర్ మంత్రి, లిక్కర్ సప్లయ్ కంపెనీలపై ఈడీ దాడులు జరుగుతున్నందున ప్రజల దృష్టిని మళ్లించేందుకు త్రిభాషా విధానం, ఎన్ఈపీపై స్టాలిన్ తప్పుడు వదంతలను ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈడీ దాడుల్లో డిస్టిలరీల నుంచి ముడుపుల రూపంలో వసూలై, లెక్కల్లో చూపించని రూ.1,000 కోట్ల లావాదేవీలు జరిగినట్టు తెలుస్తోందని, ఈ అక్రమ చెల్లింపులు ఎవరు అందుకున్నారో సీఎం వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాగా, లిక్కర్ స్కామ్ ఆరోపణలపై రూల్ 55 కింద సభలో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని బీజేపీ ఎమ్మెల్యే వనతి శ్రీనివాసన్ అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ రాశారు.
**మంత్రి సెంథిల్ వివరణ :** కాగా, టీఏఎస్ఎంఏసీ ఆపరేషన్స్‌లో అవకతవకలకు అవకాశమే లేదని తమిళనాడు ఎక్సైజ్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ తెలిపారు. సోదాల పేరుతో ఈడీ దాడులు చేసినప్పటికీ ఏ సంవత్సరంలో ఎఫ్ఐఆర్ నమోదు చేశారో చెప్పలేదన్నారు. టీఏఎస్ఎంఏసీ రిక్రూట్‌మెంట్‌లో పొరపాట్లు జరిగి ఉండవచ్చనే అభిప్రాయంతో లేనిపోని ఆరోపణలకు దిగడం సరికాదన్నారు. గత నాలుగేళ్లుగా బార్ టెండర్ల ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే జరుగుతోందని, ఏ ఆధారంతో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని వారు చెబుతున్నారని విపక్షాలను ప్రశ్నించారు. టీఏఎస్ఎంఏసీ టెంబర్‌లో అవకతవకలకు ఆస్కారమే లేదని ఆయన స్పష్టం చేశారు.

## భారత్ పై ట్రంప్ విధించిన సుంకం

**అమెరికాలో ఔషధాల ధరలు పెరిగే అవకాశం**



అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్ పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నాడు. పలు దేశాల పై పన్నుల మోతమోగిస్తున్నారు. భారత్ తమ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించిన ట్రంప్ ఏప్రిల్ రెండో తేదీ నుంచి తమ ప్రతీకార సుంకాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. భారత వస్తువులపై భారత వస్తువులపై పరస్పర సుంకాలు విధించడం గురించి ట్రంప్ మాట్లాడారు. దీంతో అమెరికాలో ఔషధాల ధరలు పెరిగే అవకాశం ఉన్నందున భారతదేశంపై ట్రంప్ విధించిన సుంకం అమెరికన్లకు మెడకు ఉచ్చుగా మారవచ్చని భావిస్తున్నారు. లక్షలాది మంది అమెరికన్లు తమ మందుల కోసం ఎక్కువ చెల్లించాల్సి రావచ్చంటున్నారు.
అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాలలో దాదాపు సగం భారత్ నుంచే ఎగుమతి అవుతున్నాయి. ఈ మందులు బ్రాండ్ నేమ్ మందుల కంటే చాలా చౌకగా లభిస్తున్నాయి. అమెరికాలో వైద్యులు రోగులకు సిఫార్సు చేసే 10 మందులలో తొమ్మిది భారతదేశం వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకున్నవే. కన్సల్టింగ్ సంస్థ IQVIA అధ్యయనం ప్రకారం, భారతీయ జనరిక్ మందులు 2022 నాటికి \$219 బిలియన్ల ఆదాకు దారితీయవచ్చు. వాణిజ్య ఒప్పందం లేకుండా ట్రంప్ సుంకాలు కొన్ని భారతీయ జనరిక్ ఔషధాలను ఉపయోగం కానివిగా మారుస్తాయని నిపుణులు అంటున్నారు. దీని వలన కంపెనీలు మార్కెట్ నుంచి నిష్క్రమించాల్సి వస్తుంది. దీంతో ఇప్పటికే ఉన్న ఔషధ కొరత మరింత తీవ్రమవుతుంది.
ట్రేడ్ రీసెర్చ్ ఏజెన్సీ - గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (GTRI) ప్రకారం ఔషధ రంగంలో భారత్ అతిపెద్ద పారిశ్రామిక ఎగుమతి. భారత్ ఏటా దాదాపు \$12.7 బిలియన్ల విలువైన ఔషధాలను ఎగుమతి చేస్తుంది. వాటిపై వాస్తవంగా ఎటువంటి పన్నులు చెల్లించదు. అయితే భారత్ కు వచ్చే అమెరికా ఔషధాలపై 10.91 శాతం సుంకం విధించబడుతుంది. అమెరికా విధించే పరస్పర సుంకాలు జనరిక్ మందులు, స్పెషాలిటీ ఔషధాల ధరలను పెంచుతాయి.

## గ్రీన్‌కార్డ్ ఉన్నంత మాత్రాన "శాశ్వత నివాసం" కాదు



అమెరికా: డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపడంతో పాటు అమెరికా పౌరసత్వంపై ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ రిలీజ్ చేశారు. వలసలపై ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ కఠినంగా వ్యవహరిస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆందోళనను పెంచాయి. ముఖ్యంగా భారతీయులతో పాటు ఆ దేశంలో స్థిర నివాసం ఏర్పరుచుకోవాలనుకునే వారికి షాక్ ఇచ్చారు.
ఆయన "గ్రీన్ కార్డు"లపై చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీశాయి. నిజానికి అమెరికాలో గ్రీన్‌కార్డు వస్తే, అక్కడ శాశ్వత నివాసిగా పరిగణించబడుతారు. ఇది అమెరికాలో నివసించడంతో పాటు పని చేసే హక్కుని ప్రసాదిస్తుంది.
అయితే, "శాశ్వత నివాసం" అనేది సంపూర్ణ హామీ కాదు అని జేడీ వాన్స్ చెప్పారు. "గ్రీన్ కార్డ్ హోల్డర్‌కు అమెరికాలో ఉండటానికి నిరవధిక హక్కు లేదు" అని చెప్పాడు. "ఇది వాక్ స్వాతంత్ర్యం గురించి కాదు, ఇది జాతీయ భద్రత గురించి. అమెరికన్ పౌరులుగా మన సమాజంలో ఎవరు చేరాలో నిర్ణయించుకునే దాని గురించి" అని చెప్పారు.
నేర కార్యకలాపాలు, దీర్ఘకాలం దేశంలో లేకపోవడం లేదా వలస నిబంధనల్ని పాటించకపోవడం వంటి కొన్ని పరిస్థితుల్లో గ్రీన్ కార్డుల్ని రద్దు చేయడానికి యూఎస్ చట్టం అనుమతిస్తుంది. ఇటీవల అమెరికన్ పౌరసత్వం కోసం ట్రంప్ "గోల్డ్‌కార్డ్" విధానాన్ని తీసుకువచ్చారు. 5మిలియన్ డాలర్లు చెల్లిస్తే ఈ గోల్డ్ కార్డును మంజూరు చేస్తామని చెప్పారు.
"ప్రస్తుతం ఉన్న విధానం భారత్, ఇతర దేశాల నుంచి వచ్చే ప్రతిభావంతుల్ని ఇక్కడ ఉండనీవ్వకుండా చేస్తోందని, గోల్డ్‌కార్డ్ చొరవ వల్ల కంపెనీలు విదేశీ ప్రతిభను నియమించుకోవచ్చు." అని ట్రంప్ చెప్పారు. గోల్డ్ కార్డ్ ప్రస్తుతం EB-5 వలస పెట్టుబడిదారు వీసాను భర్తీ చేస్తుందని భావిస్తున్నారు.
యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ నుండి వచ్చిన ఇటీవలి డేటా ప్రకారం, యూఎస్ వర్క్ వీసాల వల్ల భారతీయ పౌరులు ప్రధాన లబ్ధిదారులుగా ఉన్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, అక్టోబర్ 2022 మరియు సెప్టెంబర్ 2023 మధ్య జారీ చేయబడిన మొత్తం H1B వీసాలలో 72.3 శాతం భారతీయ దరఖాస్తుదారులకే దక్కాయి

## పోక్సో కేసులో యడియూరప్పకు స్వల్ప ఊరట



తనపై నమోదైన పోక్సో కేసు విచారణకు సంబంధించిన విషయంలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్పకు కర్ణాటక హైకోర్టు స్వల్ప ఊరట కల్పించింది. కర్ణాటక: మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ఓ బాలికను లైంగికంగా వేధించిన కేసులో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్పకు న్యాయస్థానం స్వల్ప ఊరట కల్పించింది. మార్చి 15న పోక్సో కేసు విచారణకు హాజరుకావాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఇటీవల ఆయనను ఆదేశించింది. తాజాగా కర్ణాటక హైకోర్టు ఆ కేసుకు సంబంధించిన సమన్లను నిలిపివేసింది. 17 ఏళ్ల బాలికపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడినట్లు గతంలో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఓ మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి గత ఏడాది ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఆ సమయంలో తన కుమార్తెను భాజపా నేత బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను యడియూరప్ప కార్యాలయం ఖండించింది. ఫిర్యాదుదారు గతంలోనూ పలువురిపై ఇలాంటి ఆరోపణలు చేశారని పేర్కొంది.

# పవన్ కళ్యాణ్ నోటా తెలంగాణ మాట

● తెలంగాణపై కీలక వ్యాఖ్యలు ● జనసేన జన్మస్థలం తెలంగాణ, కర్మస్థలం ఆంధ్రప్రదేశ్ అంటూ ప్రస్తావన ● కొండగట్టు అంజన్నను ప్రస్తావించిన జనసేన నేత ● దాశరథి దాశరథి రంగాచార్యుల నుండి గద్దర్ వరకు ఉపన్యాసంలో ప్రస్తావన ● వీర మహిళలను రాణి రుదమ్రలుగా అభివర్ణించిన పవన్ కళ్యాణ్ ● జయకేతనం సభలో తెలంగాణ ప్రాంత నేతల ఔన్నత్యాన్ని ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన జన్మ స్థలం తెలంగాణ అయ్యింది.. కర్మ స్థలం ఆంధ్రప్రదేశ్ అయ్యింది. కృాఎష్ణమాచార్య మాటలు.. మాకే కాదు.. మన ప్రజలకు ఊతమిచ్చాయి. నా గుండె లోతుల్లో నుంచి మీ అందరికీ ధన్యవాదాలు. మూగబోయిన కోటి మంది తమ్ముళ్ల గళాన్ని వినిపించిన నా తెలంగాణా కోటి రతనాల వీణ. అలాంటి కోటి ధివిటీల కాంతి జ్యోతి తెలంగాణా. ఆనాడు కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాకు చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి ఆశీస్సులు.. నన్ను ప్రేమించే ప్రజల దీవెన నాకు ఊపిరి ఇచ్చింది. అలాంటి తెలంగాణ బిడ్డలందరికీ నా హృాఎదయపూర్వక వందనాలు. బండెనక గట్టి.. పదహారు బండ్లు కట్టి.. అంటూ కాళ్లకు గజ్జె కట్టి.. చేతికి కర్ర పెట్టి.. ఆటని, పాటని ఆయుధంగా మలిచిన వాడు.. యువతలో స్ఫూర్తిని నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తమ్ముడు అని ఆప్యాయంగా పలకరించే.. మన దగ్గర లేని నా గద్దరన్న. మా ఆడపడుచులు, వీర మహిళల స్ఫూర్తి, పోరాటాన్ని నేను మరువను. మీరంతా రాణి రుదమ్రలు రాణి రుదమ్రనను జనసేన వీరమహిళలు. అందరి క్షేమం కాంక్షించే సూర్య కిరణాల లేలేత కిరణాలు. తేడా వస్తే కాల్చి ఖతం చేసే లేజర్ భీమ్లు.. మా జనసేన వీర మహిళలు అంటూ తన ప్రసంగంలో పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపారు.

## 3300 గుర్తులతో పోటీ..
# ఎంపికే వివాదం

కేంద్రం, తమిళనాడు డీఎంకే ప్రభుత్వాల మధ్య హిందీ గొడవ.. 'రూపీ' లోగో వివాదానికి దారి తీసింది. ఆ రాష్ట్ర బడ్జెట్ లోగోలో ఇప్పటివరకు ఉన్న లోగో స్థానంలో తమిళంలోని 'రూ' అనే తమిళ అక్షరాన్ని మార్చడమే ఇందుక్కారణం. అయితే, రూపాయిని సూచించే ఈ గుర్తును ఓ తమిళ వ్యక్తే రూపొందించాడన్న సంగతి తెలిసిందే. మూడు వేలకు పైగా వచ్చిన గుర్తులతో పోటీపడి ఇది విజయం సాధించింది. అయితే దీని ఎంపిక ప్రక్రియా ఓ వివాదం కావడం గమనార్హం. భారత రూపాయిని సూచించ డానికి ఓ మంచి సంకేతం కావాలంటూ 2009 మార్చి 5న కేంద్ర ప్రభుత్వం ఓ పోటీని నిర్వహించింది. ఆ గుర్తు మన విలువలు, సంప్రదా యాలను ప్రతిబింబించేలా ఉండాలని 2010 కేంద్ర బడ్జెట్ సందర్భంగా నాటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ తెలిపారు. ఈ పోటీకి దేశవ్యాప్తంగా 3,331 స్పందనలు వచ్చాయి. అన్ని గుర్తుల్లో నుంచి ఐదు సింబల్స్‌ను షార్ట్‌లిస్ట్ చేశారు. నందిత మెహ్రోత్రా, హితేశ్ పద్మశాలి, షిబిన్ కేకే, షారుఖ్ ఇరానీ, డి.ఉదయ్ కుమార్ రూపొందించిన గుర్తులు ఈ జాబితాలో ఉన్నాయి. 2010 జూన్‌లో కేంద్ర మంత్రివర్గం సమావేశమై వీటిల్లో ఒకదాన్ని ఫైనల్ చేసింది. ఉదయ్‌కుమార్ రూపొందించిన గుర్తు విజేతగా నిలిచినట్లు అదే ఏడాది జులైలో ఆర్థికశాఖ ప్రకటించింది.
**సమానత్వాన్ని సూచిస్తూ..** దేవనాగరి లిపిలోని 'ర', లాటిన్ బాషలోని 'ఆర్' అక్షరాన్ని మిళితం చేసి ఈ సింబల్‌ను ఉదయ్‌కుమార్ రూపొందించా రు. పైనున్న రెండు అడ్డగీతలు మన జాతీయ పతాకాన్ని, సమానత్వాన్ని సూచిస్తాయి. అంటే ఆర్థిక అసమానతలను తగ్గించాలనే ఉద్దేశం తో దీన్ని ఇలా తీర్చిదిద్దారు. 2010 నుంచి భారత ప్రభుత్వం ఈ గుర్తును అధికారికంగా వినియోగి స్తోంది. అప్పటినుంచి నాణేలు, కరెన్సీ నోట్లతో పాటు పోస్టల్ స్టాంప్‌లు, బ్యాంకు చెక్కుల్లోనూ మనకు కన్పిస్తోంది.
**వివాదాస్పదంగా మారిన ఎంపిక..** అయితే, దీని ఎంపిక అప్పట్లో వివాదాస్పదమైంది. రూపీ సింబల్ పోటీదారుల్లో ఒకరైన రాకేశ్‌కుమార్ అనే వ్యక్తి ఎంపిక ప్రక్రియను సవాల్ చేస్తూ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోటీలో వివక్షపూరితంగా వ్యవహరించారని, లోపాలు, అసమానతలు ఉన్నాయని ఆరోపించారు.

## ఉగ్రవాదానికి మూలం ఎక్కడో ప్రపంచానికి తెలుసు

**పాక్‌పై భారత్ మండిపాటు**



భారత్ పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తోందని పాకిస్థాన్ న్యూదిల్లీపై మరోసారి నోరు పారేసుకుంది. ఈ విషయంపై భారత విదేశాంగ శాఖ స్పందిస్తూ.. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది. ఉగ్రవాదానికి కేంద్రం ఎక్కడుందో ప్రపంచం మొత్తానికి తెలుసని విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ అన్నారు. వారు ఇతరుల వైపు వేళ్లు చూపించే బదులు తమ అంతర్గత సమస్యలపై దృష్టిసారిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు.
**బలోచిస్థాన్‌ను సందర్శించిన పాక్ ప్రధాని**
బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు.
గతంలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ఏ అఘాయి త్యానికి పాల్పడినా భారత్ వైపు చూపించేవారని, ఇప్పుడు పాక్ విదేశీ విధానంలో ఏమైనా మార్పు ఉంటుందా అని మీడియా నుంచి ఎదురైన ప్రశ్నకు షఫ్ఖత్ అలీఖాన్ ఈవిధంగా స్పందించారు. పాక్ విదేశీ విధానంలో ఎలాంటి మార్పులేదని స్పష్టంచేశారు. "భారత మీడియా ఒకవిధంగా బీఎల్‌ఏను కీర్తిస్తోంది. ఇది అధికారికంగా కాకపోయినా ఒక విధంగా ఆ దేశ విధానాన్ని ప్రతిబింబిస్తోంది" అని పేర్కొన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) వేర్పాటు వాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది.
**ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలి: అఫ్గానిస్థాన్**
రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.

## వరంగల్‌లో కిలేడీ గ్యాంగ్ అరాచకాలు

● భయాందోళనలో తల్లిదండ్రులు ● అమాయక బాలికలే లక్ష్యం ● డ్రగ్స్ ముఠా ఆకృత్యాలు ● పోలీసుల విచారణలో సంచలన విషయాలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః వరంగల్లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృాఎత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్కు టచ్లో ఉన్న మానవ మృాఎగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృాఎత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అసెంబ్లీ నుంచి జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆందోళన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని శాసనసభ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదిలాబాద్ టూ ఆలంపూర్ తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను కాలబెట్టారు. ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినదించారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం అన్నారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## మెగాస్టార్ కి యు.కె పార్లమెంట్ లో సన్మానం



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ డా. చిరంజీవి కొణిదలకి కి హౌస్ ఆఫ్ కామన్స్ – యు.కె పార్లమెంట్ లో గౌరవ సత్కారం జరగనున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యుకె కి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవి ని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ, సినిమా మరియు ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ అనేది యు.కె లో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు.. వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంతుంది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ లైఫ్ టైమ్ ఆచీవ్మెంట్ అవార్డును తొలిసారిగా అందజేస్తోంది. దాన్ని చిరంజీవి అందుకోనుండటం విశేషం. ఇది ఆయన కీర్తి కీరటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. యు.కె కు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ ఆచీవ్మెంట్ అవార్డ్ ఇవ్వటం అనేది ప్రత్యేకమైన సందర్భం. 2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్‌ను చిరంజీవి అందుకున్నారు.

## 'మంగపతి'.. 'కోర్టు'లో నట విశ్వరూపం



హీరో శివాజీ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అవసరం లేదు. తెలుగులో అనేక సినిమాల్లో హీరోగా నటించిన ఆయన తర్వాత కాలంలో సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. తర్వాత బిగ్ బాస్ లో ఆయన ఎంట్రీ ఆ తర్వాత ఆయన వ్యక్తిత్వం చూసి అనేకమంది ఈ జనరేషన్ కిడ్స్ కూడా ఆయనకు అభిమానులుగా మారిపోయారు. ఇక ఆ తర్వాత ౘ90స్ అనే వెబ్ సిరీస్ తో మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి చెరగని ముద్ర వేసుకున్నారు. అలాంటి శివాజీ తాజాగా నాని నిర్మాతగా రామ్ జగదీష్ అనే కొత్త కుర్రాడి దర్శకత్వంలో రూపొందించిన కోర్ట్ అనే సినిమాలో నటించాడు. ఈ సినిమాలో మంగపతి అనే పాత్రలో నటించాడు అనడం కంటే జీవించాడు అని చెప్పవచ్చు. స్క్రీన్ మీద శివాజీ కనపడిన ప్రతిసారి ఆయన నటన, ఆయన డైలాగ్ డెలివరీకి అభిమానులు ఫిదా అయిపోతున్నారు. అంతేకాక ఒక్కోసారి శివాజీ నటన చూసి చప్పట్లు చరుస్తూ అభినందిస్తున్నారు అంటే ఆయన ఆ పాత్రలో ఎంతగా ఒదిగిపోయాడో అర్థం చేసుకోవచ్చు. మనం రియాలిటీలో చూసిన కొన్ని పాత్రలకు ఆపాదించుకునేలా ఆ పాత్ర ఉండటంతో చాలామంది శివాజీ పాత్రకు కనెక్ట్ అయిపోతున్నారు. కేవలం ఆడియన్స్ మాత్రమే కాదు విశ్లేషకులు సైతం తమ రివ్యూస్ లో శివాజీ నటన గురించి ప్రస్తావిస్తున్నారు. సినిమాల్లో రీఎంట్రీ ఇవ్వడం అందరూ చేస్తూనే ఉంటారు కానీ ఇలాంటి ఒక సాలిడ్ పాత్రతో రీఎంట్రీ ఇవ్వడం శివాజీకే చెల్లిందేమో. ఇక ఈ పాత్ర దెబ్బతో శివాజీకి సెకండ్ ఇన్నింగ్స్ లో మరిన్ని పాత్రలు లభిస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## హ్యాపీ బర్త్ డే టు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి



పలు సూపర్ హిట్ చిత్రాలకు మ్యూజిక్ అందిస్తూ సక్సెస్ ఫుల్ మ్యూజిక్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు గౌర హరి. ఆయన ఈరోజు తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయన మ్యూజిక్ కంపోజ్ చేసిన హనుమాన్ సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీగా ఘన విజయాన్ని అందుకుంది. పలు బాక్సాఫీస్ రికార్డులను క్రియేట్ చేసింది. ఈ సినిమాలో సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. హనుమాన్ సక్సెస్ తర్వాత గౌర హరి పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. తేజ సజ్జ హీరోగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రూపొందిస్తున్న మిరాయి మూవీకి మ్యూజిక్ అందిస్తున్నారు గౌర హరి. ఈ సినిమా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు మరో బాలీవుడ్ మూవీకి సంగీతాన్ని అందిస్తున్నారు గౌర హరి. ఈ ఇయర్ ఆయనకు స్పెషల్ గా ఉండబోతోంది. ఈ టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ మరిన్ని క్రేజీ మూవీస్ చేసేందుకు రెడీ అవుతున్నారు.



## మే 9న 'హరి హర వీరమల్లు'

- మారిన 'హరి హర వీరమల్లు' విడుదల తేదీ
- మార్చి 28వ తేదీ నుంచి మే 9వ తేదీకి వాయిదా
- ఆలస్యంగా వచ్చినా సంచలనం సృష్టిస్తుందనే నమ్మకంతో చిత్ర బృందం

ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో 'హరి హర వీరమల్లు' ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రాన్ని, మొదట మార్చి 28న విడుదల చేయాలని అనుకున్నారు. కానీ, ఇంకా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్నందున విడుదలను వాయిదా వేశారు. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్ లో పవర్ స్టార్ కనిపించనున్నారు. మొఘల్ రాజుల నుండి కోహినూర్ వజ్రాన్ని దొంగిలించడంతో పాటు, ప్రేక్షకుల మనసు దోచుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నారు. న్యాయం కోసం యుద్ధం చేయనున్న వీరమల్లు, మే 9వ తేదీన థియేటర్లలో అడుగు పెట్టనున్నారు.

'హరి హర వీరమల్లు' చిత్రం మే 9న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. భారీ మరియు సోలో విడుదల కావడంతో.. ఇండియా, ఓవర్సీస్ అనే తేడా లేకుండా అన్ని చోట్లా ఈ చిత్రం సంచలన వసూళ్ల రాబడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

కరోనా మహమ్మారి మరియు పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ.. చిత్ర దర్శకత్వ బాధ్యతలు తీసుకున్న ఎ.ఎం. జ్యోతి కృష్ణ, ఎక్కడా రాజీ పడకుండా వేగంగా 'హరి హర వీరమల్లు' సినిమాని పూర్తి చేస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఛాయగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభ గల ఈ సాంకేతిక బృందం, ప్రేక్షకులకు వెండితెరపై మరపురాని అనుభూతిని అందించబోతోంది.

పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ చిత్రంలో భాగమయ్యారు. మొఘల్ చక్రవర్తిగా బాబీ డియోల్ నటిస్తున్నారు. యానిమల్, డాకు మహారాజ్ చిత్రాలతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. ప్రతినాయక పాత్రలో మరోసారి తనదైన ముద్ర వేయనున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'సంబరాల యేటిగట్టు' టీం సెలబ్రేట్స్ హోలీ

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టుతో తన కెరీర్‌ను న్యూ హిట్స్ కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ లో సాయి దుర్ఘ తేజ్ నెవెర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్నారు. బ్లాక్‌బస్టర్ హనుమాన్‌తో భారీ విజయం సాధించిన తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హోలీ శుభ సందర్భంగా, మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇది మొత్తం టీం వారి ముఖాల్లో ఆనందంతో నిండినట్లు చూపిస్తుంది. సాయిధరమ్‌తేజ్ తన టీం ఉత్సాహపరిచేందుకు తన చేతిని పైకెత్తడం కనిపిస్తుంది. ఈ గెస్చర్ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది. ఇప్పటికే విడుదలైన కార్నేజ్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సంబరాల యేటిగట్టు చుట్టూ ఉన్న బజ్ నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. సంబరాల యేటిగట్టు షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం



టీం హైదరాబాద్‌లో ఒక పాటను చిత్రీకరిస్తోంది. భారీ బడ్జెట్‌తో సంబరాల యేటిగట్టు సాయి దుర్గ తేజ్‌కు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌లో అద్భుతమైన సాంకేతిక బృందం ఉంది. వెట్రి పళనిసామి సినిమాటోగ్రఫీ, బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, నవీన్ విజయ కృష్ణ ఎడిటింగ్, గాంధీ నడికుడికర్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది.

## క్రేజీ డైరెక్టర్‌తో చావా హీరో



బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కబీర్ ఖాన్ 'చావా' హీరో విక్కీ కౌశల్ ఓ భారీ ప్రాజెక్ట్ కోసం చేతులు కలుపనున్నారు. ఆ మేరకు దర్శకుడు అధికారికంగా దీనిని ధృవీకరించాడు. ప్రస్తుతానికి ఇంకా ఇది ప్రాథమిక దశలోనే ఉన్నా, విక్కీకౌశల్ తో మంతనాలు సాగిస్తున్నానని కబీర్ ఖాన్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంకా సమయం పట్టొచ్చు. ఇంకా ఆరంభంలోనే ఉన్నామని, తన ఆలోచనలను విక్కీకి చెబుతున్నానని అన్నాడు. కబీర్ ఖాన్ పాపులర్ హీరో సల్మాన్ ఖాన్ కి అత్యంత సన్నిహితుడు. అతడు సల్మాన్, కత్రిన ఇద్దరితోను పలు క్రేజీ ప్రాజెక్టుల కోసం పని చేసాడు. కత్రిన, విక్కీ ఇద్దరితో తనకు ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా విక్కీతో కలిసి పని చేయడం సులువుగా ఉంటుందని కూడా కబీర్ అన్నారు. సల్మాన్ కి భజరంగి భాయిజాన్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందించిన కబీర్ ఖాన్, విక్కీ కోసం ఎలాంటి స్క్రిప్టును ఎంపిక చేస్తారు? అన్నది ఆసక్తిని కలిగిస్తోంది. కబీర్ ఖాన్- కత్రినా కైఫ్ న్యూయార్క్ – ఏక్ థా టైగర్ వంటి పలు విజయవంతమైన చిత్రాల కోసం కలిసి పనిచేశారు. వృత్తిపరమైన స్నేహానికి మించి నిజ జీవితంలో కూడా వారి మధ్య గొప్ప బంధం ఉంది. విక్కీ అత్యుత్తమ నటులలో ఒకరు అంటూ ప్రశంసలు కురిపించిన కబీర్ ఖాన్ అతడితో కలిసి పని చేయడానికి ఇష్టపడతానని అన్నారు. నేను విక్కీ -కత్రినా ఇద్దరికీ చాలా క్లోజ్. కాబట్టి నేను విక్కీతో కలిసి పనిచేయడానికి ఇష్టపడతాను. ఒక నటుడితో దర్శకుడు ఆలోచనలను చర్చిస్తాడు. కలిసి పని చేయాలనే ఆలోచన ఉంటుంది.. విక్కీతో ప్రస్తుతం చర్చిస్తున్నాను! అని కబీర్ ఖాన్ అన్నారు. ప్రస్తుతానికి రెండు స్క్రిప్టులపై పని చేస్తున్నాను.. అని కూడా దర్శకుడు కబీర్ ఖాన్ అన్నారు. ఆరేడు నెలల విరామం తర్వాత దీనిపై పని చేస్తానని కూడా వెల్లడించాడు. కబీర్ ఖాన్ ప్రస్తుతం తన వెబ్ సినిమా 'మై మెల్‌బోర్న్' విడుదల కోసం ఎదురు చూస్తున్నాడు. దీనిని మరో ముగ్గురు ప్రముఖ దర్శకులు – ఇంతియాజ్ అలీ, ఓనిర్, రిమా దాస్ లతో కలిసి దర్శకత్వం వహించారు. ఇది మార్చి 6న ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిజీలలో, మార్చి 14న భారతదేశంలో విడుదల కానుంది.

## కిల్లింగ్ లుక్స్‌లో దిశాపటానీ



2015లో మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లోఫర్ సినిమాతో దిశా పటాని హీరోయిన్‌గా పరిచయం అయింది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాన్ని సొంతం చేసుకోలేక పోయింది. దాంతో దిశా పటానీ తెలుగులో ఒకటి రెండు చిన్న ఆఫర్లు వచ్చినా తిరస్కరించి బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ వచ్చింది. లోఫర్ సినిమా నిరాశ పరచినా దిశా పటానికి బాలీవుడ్‌లో ఎంఎస్ ధోని సినిమాతో మొదటి విజయం దక్కింది. ఆ సినిమాలో దిశా నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది. సింప్లీ సూపర్ అంటూ చాలా మంది ప్రశంసలు కురిపించడంతో బాలీవుడ్‌లో ఈ అమ్మడు బిజీ అయింది. 2016లో విడుదలైన 'ఎంఎస్ ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో బాలీవుడ్‌లో ఆఫర్లు సొంతం చేసుకుంది. హిందీ సినిమాల కంటే ముందు చైనీస్ మూవీలో ఈమెకు ఛాన్స్ రావడం విశేషం. చైనీస్ మూవీలో కనిపించిన ఈ అమ్మడు ఆ తర్వాత అక్కడ సినిమాలు చేయలేదు. చైనీస్ మూవీ కుంగ్ ఫూ యోగా తర్వాత బాలీవుడ్‌లో ఈమె వరుసగా సినిమాలు చేసింది. ఏడాదికి ఒకటి రెండు సినిమాల చొప్పున బిజీ హీరోయిన్‌గా మారింది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు రెగ్యులర్‌గా షేర్ చేయడం ద్వారా అత్యధిక ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాలో ఈమెను 61 మిలిన్‌ల మంది ఫాలో అవుతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉండే ఈమె తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. సాధారణంగానే స్కిన్ షో చేసి దిశా పటానీ ఫోటోలు షేర్ చేస్తే చూపు తిప్పుకోవడం కష్టం. అలాంటిది ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా కనిపించడంతో పాటు, క్లోజప్ అందంతో కవ్విస్తుంది. ఇలాంటి ఫోటోలతో ఫ్యాన్స్‌ను చంపేస్తావా ఏంటి అంటూ కొందరు సరదాగా కామెంట్ చేస్తున్నారు. ముందు ముందు ఈమె బాలీవుడ్‌లో మోస్ట్ అవైటెడ్ మూవీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇబ్బడి ముబ్బడిగా సినిమాలు కమిట్ కాకుండా ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044